నేటి దినపత్రిక
# సూర్య

ఆదివారం
15 అక్టోబర్
2023
పేజీలు 8

గుంటూరు పల్నాడు





## దసరా ఉత్సవాలకు సర్వం సిద్ధం

- ముస్తాబైన పోలేరమ్మ దేవస్థానం
- శ్రీదేవి శరన్నవరాత్రుల బ్రోచర్ ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

భక్తుల పాలిట కల్పతరువై... మనసారా వేడిన మహిళల కొంగు బంగారమై... వారి కష్టాలను కడతేర్చి, అష్టైశ్వర్యాలను ప్రసాదించే జగన్మాతగా చుట్టుగుంట పోలేరమ్మ తల్లి పూజలందుకుంటున్నట్లు ప్రభుత్వ విప్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి చెప్పారు. ఎంతో ప్రాశస్త్యం గల పోలేరమ్మ తల్లి దేవస్థానంలో ఆదివారం నుంచి శ్రీదేవి శరన్నవరాత్రి మహెూత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయని ఆయన తెలిపారు. 20 సంవత్సరాల **మిగతా 3వ పేజీలో**





సుగంధ ద్రవ్యాల పంటలను పండించడంలో భారతదేశం.ప్రాచీనకాలం నుంచీ ఎంతో ప్రసిద్ధిగాంచింది సుగంధ ద్రవ్యాల సాగు, ఉత్పత్తికి . దేశ సంస్కృతిలో పసుపు పంట ప్రత్యేక స్థానం. పొందింది ఉమ్మడి గుంటూరు జిల్లాలోని కృష్ణా నదీ తీరంలో ఉన్న డెల్టా ప్రాంతంలోని పలు లంక గ్రామాలు ఎన్నో సంవత్సరాల నుండి నాణ్యమైన పసుపు ను పండిస్తూ గుంటూరు జిల్లా అగ్రగామిగా గుర్తింపు పొందింది. పసుపు పంట ప్రాముఖ్యతను గుర్తించి తెనాలి డివిజన్లోని దుగ్గిరాలలో ప్రభుత్వం పసుపు మార్కెట్ యార్డును నెలకొల్పింది. ఈ యార్డుకు తరలివచ్చి పసుపుకు అంతర్జాతీయ మార్కెట్లో మంచి డిమాండ్ ఉంది. ఇక్కడి నుంచి విదేశాలకు కూడా పసుపు ఎగుమతి అవుతుందటంలో అతిశయోక్తి లేదు. రాష్ట్రంలోని పొరుగు జిల్లాల నుంచి కూడా దుగ్గిరాల వచ్చే పసుపు విక్రయించుకుంటున్నారంటే యార్డుకు ఎంతటి ప్రాధాన్యత ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. దీంతోసుగంధద్రవ్యాల్లో రా రాజుగా పేరుగాంచిన. పసుపు రైతులకు చేయూత ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం అత్యంత ముఖ్యమైన జాతీయ పసుపు బోర్డు ఏర్పాటుతో పసుపు రైతుల సమస్యలకు మేలైన పరిష్కారాలు లభిస్తాయన్న ఆశలు చిగురిస్తున్నాయి..

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

## పసిడి వన్నెల పసుపుకి పసుపు బోర్డు

# ఊతమిచ్చేనా..!!



- దుగ్గిరాల యార్డ్ పసుపుకు. భలే గిరాకీ
- లంక గ్రామాల్లో సిరులు చిందిస్తున్న పసుపు
- సుగంధ ద్రవ్యాల్లో రారాజుగా గుర్తింపు
- విదేశాలకు ఎగుమతి అవుతున్న లంక గ్రామాల పసుపు

ప్రాచీనకాలం నుంచీ భారతదేశం సుగంధ ద్రవ్యాల సాగు, ఉత్పత్తికి ప్రసిద్ధి. దేశ సంస్కృతిలో పసుపుది ప్రత్యేక స్థానం. పసుపు సుగంధద్రవ్యాల్లో అత్యంత ముఖ్యమైన వాణిజ్య పంట. జాతీయ పసుపు బోర్డు ఏర్పాటుతో పసుపు రైతుల సమస్యలకు మేలైన పరిష్కారాలు లభిస్తాయన్న ఆశలు ఈ ప్రాంత రైతుల్లో చిగురిస్తున్నాయి. ప్రపంచంలో అతిపెద్ద పసుపు ఉత్పత్తిదారు, వినియోగదారు, ఎగుమతిదారు మన దేశమే. ప్రపంచ పసుపు వాణిజ్యంలో భారత్ వాటా 60 శాతానికి పైగా ఉంది. మనదేశంలో రైతులు ముప్పై రకాల పసుపును ఇరవై రాష్ట్రాల్లో సాగుచేస్తున్నారు. అందులో గుంటూరు జిల్లాలోని కృష్ణా డెల్టా ప్రాంతంలోని లంక గ్రామాల్లో పండే పసుపు కు మంచి డిమాండ్ ఉంది. ఎక్కువగా మహారాష్ట్ర, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో పసుపు పండినప్పటికీ లంక గ్రామాల్లో పండే పసుపును ప్రత్యేకంగా కూరలు, ఇతర వైద్యంలో వాడటం అనాదిగా వస్తోంది దేశవ్యాప్తంగా చూసినట్టయితే పసుపు సాగులో మహారాష్ట్ర మొదటి స్థానంలో, తెలంగాణ రెండో స్థానంలో ఉన్నాయి. 2022-23లో 3.24లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో సాగుచేయగా, సుమారు 11.61లక్షల టన్నుల పసుపు దిగుబడి వచ్చింది. ఇందులో సుమారు రూ.1728 కోట్ల విలువైన 1.534 లక్షల టన్నుల పసుపు, అనుబంధ ఉత్పత్తులు విదేశాలకు ఎగుమతి అయ్యాయి. ఇందులోనూ లంక ప్రాంతాల్లో పడిన పసుపు ఎగుమతి బాగా జరిగినట్లు తెలుస్తోంది. మన దేశంలో నాణ్యమైన పసుపు పంట పేరు **మిగతా 3వ పేజీలో**



### టీడీపీ చేపట్టిన..

# న్యాయానికి సంకెళ్లు..!!

టిడిపి స్పీడు పెంచింది. రోజుకొక వినూత్న కార్యక్రమాలతో జగన్ సర్కార్‌పై వత్తిడి పెంచింది. స్కిల్ స్కాం కేసులో టిడిపి అగ్రనేత చంద్రబాబు అక్రమంగా అరెస్టు చేశారని ఇప్పటికే జన బాహుల్యంలోకి తీసుకెళ్ళింది.ఇక నుంచి ప్రతి అంశాన్ని సీరియస్‌గా తీసుకుని కార్యక్రమాలను రూపొందించేందుకు వ్యూహాత్మక అడదుగులు వేస్తోంది. అసలు చంద్రబాబు అరెస్టు చేయడమే న్యాయానికి సంకెళ్లు వేయడమేనన్న భావన ప్రజల్లోకి చొచ్చుకు వెళ్లే విధంగా కార్యక్రమాలు రూపొందిస్తున్నారు. గత నెల 9 వతేదీన చంద్రబాబును అరెస్టు చేసిన దగ్గరనుంచి జిల్లా వ్యాప్తంగా వివిధ మార్గాలలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించిన టిడిపి జిల్లా వ్యాప్తంగా స్పీడు పెంచాలని నిర్ణయించిది. ఇందులో భాగంగా పల్నాడు జిల్లాలోని ఏడు నియోజకవర్గాలలో రాత్రి 7 గంటల నుంచి 7.05 వరకు చేతులకు సంకెళ్లు వేసుకుని న్యాయానికి సంకెళ్లు ఇంకెన్నాళ్లు అని నినదించాలి. వెంటనే అవి సోషల్ మీడియాలో పోస్టు చేయాలని నిర్ణయం తీసుకుంది.

నేటి దిన పత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా

జగన్ సర్కార్‌పై టిడిపి యుద్ధానికి సన్నద్ధమయింది.ఒక వైపు టిడిపి అధినేత చంద్రబాబును అరెస్టు విషయంలో తీవ్ర ఆగ్రహంతో ఉన్న టిడిపి శ్రేణులు ఇక నుంచి వైసిపిపై ప్రత్యక్ష యుద్ధానికే సిద్ధమవుతున్నట్లుగా తెలుస్తోంది. ఆగస్టు నుంచి 9న చంద్ర బాబును స్కిల్ స్కాం కేసులలో అరెస్టు చేసిన నేపధ్యంలో టిడిపి ఇప్పటి వరకు వివిధ మార్గాలలో ఆందోళనలు చేపట్టింది. క్షేత్ర స్థాయిలో ప్రజలకు తెలిసే విధంగా కార్యక్రమాలు చేసిన టిడిపి వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఒక వైపు ఆందోళనలు చేస్తూనే **మిగతా 3వ పేజీలో**

- వినూత్న నిరసనకు లోకేష్ పిలుపు
- ధర్మ పోరాటానికి మద్దతు ఇవ్వాలని వేడుకోలు
- జగన్ సర్కార్‌పై ఆగ్రహంతో ఉన్న టిడిపి
- నేడు చేతులకు సంకెళ్లు వేసుకుని నిరసన
- న్యాయానికి ఇంకెన్నాళ్లు సంకెళ్లు అని నినదించాలి
- నిరసన వీడియోలను సామాజిక మాద్యమాల్లో పోస్టు
- లోకేష్ పిలుపుతో ఆందోళనలలో స్పీడు పెంచిన టీడీపీ

## ప్రభుత్వ ఆస్పత్రికి రూ.10 లక్షల పరికరాలు ఇచ్చేందుకు కలెక్టర్ హామీ



సత్తెనపల్లి,మేజర్‌న్యూస్: పట్టణంలోని ఏరియా ప్రభుత్వ ఆస్పత్రికి రూ.10 లక్షలు విలువచేసే కంటి పరికరాలు ఇచ్చేందుకు పల్నాడు కలెక్టర్ హామీ ఇచ్చారని అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ పేర్కొన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ ను కలసి ఆస్పత్రికి అవసరమైన పరికరాలు అందజేయుటకు నిధులు మంజూరు చేయాలని రామకృష్ణ వినతిపత్రం అందజేశారు. కలెక్టర్ లోతేటి శివశంకర్ స్పందించి కంపెనీ సోషల్ రెస్పాన్సిబిలిటీ ఫండ్ క్రింద వెంటనే నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.

## మెగా డియస్సీ పై ప్రభుత్వ మాట తప్పిందా... మడం తిప్పిందా..!!



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: వైసిపి ఎన్నికల ఎజెండాలోని మెగా డి యస్సీ ఏమైంది..?మాట తప్పిందా మడం తిప్పిందా... అని తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ సత్తెనపల్లిశాఖ అధ్యక్షులు మద్దినేని వెంకట చలపతి రావు ఏద్దేవా చేశారు. శనివారం ఎన్టీఆర్ భవన్ లో జరిగిన పాత్రికేయ సమావేశంలో మద్దినేని నిప్పులు చెరిగారు. లక్షలాది నిరుద్యోగ యువ తను సిఎం మోసం చేశారన్నారు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా నిరుద్యోగుల జీవితాల్ని బుగ్గిపాలు చేసారన్నారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి దివ్వెల శ్రీనివాసరావు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు బొక్క సంగీతరావు, హైకోర్టు న్యాయవాది ఉల్లం శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ బెట్టింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు: సీఐ జయకుమార్

కారంపూడి, మేజర్‌న్యూస్: ఇండియా పాకిస్తాన్ మ్యాచ్ పురస్కరించుకొని క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని కారంపూడి సిఐ దార్ల. జయకుమార్, ఎస్ఐ ఎం. రామాంజనేయులు అన్నారు. శనివారం వారు మీడియాతో మాట్లాడుతూ క్రికెట్ బెట్టింగ్ కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఇప్పటికే బెట్టింగ్ లపై నిఘను ఏర్పాటు చేయడం జరిగిందని ధాబాలు, రెస్టారెంట్లు, టిస్టాల్‌ల వద్ద ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయడం జరిగిందని బెట్టింగ్ ఆడుతున్నట్లు అలాగే ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిసిన వారు పోలీస్ శాఖకు సమాచారం ఇస్తే గొప్యంగా ఉంచుతామని వారు అన్నారు. బెట్టింగ్ లకు పాల్పడినట్లు నిరుపన అయితే క్రిమినల్ కేసు నమోదు చేస్తామని గతంలో క్రికెట్ బెట్టింగ్ ఆడిస్తూ పట్టుబడ్డ పాత నేరస్తుల పై కూడా నిఘా ఉంచినట్లు వారు తెలిపారు.

## నాణేల సేకరణ కర్త జాన్ బాబుకు సన్మానం



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: ఈరోజు సత్తెనపల్లి కళామండలి వారి ఆధ్వర్యంలో ప్రముఖ చిత్రకారుడు శ్రీ వజ్రగిరి జస్టిస్ గారి జన్మదిన వేడుకలలో ప్రముఖ నాణేల సేకర్త పెదకూరపాడు కు చెందిన కంచర్ల జాన్ బాబు దంపతులను సన్మానించి జ్ఞాపిక అందించారు. ఈ కార్యక్రమంలో వజ్రగిరి జస్టిస్ గారు,పోసిపోగు యిర్మీయా గారు, రామ్మూర్తి గారు, సాంబశివరావు గారు, కళామండలి సభ్యులు పాల్గొన్నారు. తనను సన్మానించినందుకు కళామండలి సభ్యులకు జాన్ బాబు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ముఖ్యమంత్రి రిషికొండకు పారిపోతున్నారు!

### పల్నాడు జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు "గన్నమనేని"




సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్ : ముఖ్యమంత్రి రిషికొండకు పారిపోతున్నారు.. నాలుగున్నరేళ్ళు ప్రజా రాజధాని అమరావతిని నాశనం చేసి, రాజధాని ఉన్న విజయవాడ, గుంటూరు జంట నగరాల ప్రజలకు చుక్కలు చూపించి, మిగిలిన 120 రోజుల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి నుంచి విశాఖలోని రిషికొండకు పారిపోతున్నా రాణి పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గన్నమనేని శ్రీనివాసరావు ఎద్దేవ చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం వెళ్తున్నాను అన్నమాట, అమరావతి కోసం తాడేపల్లిలో ఇల్లు కట్టుకున్నా అన్న మాట, రెండు కూడా "అవసరానికి ఓ అబద్ధం"లాంటివే. ఎన్నికలకు ముందు తాను మాత్రమే రాజధాని లో ఇల్లు కట్టానని రైతులను నమ్మించి, ఇల్లు కట్టుకొని రైతులను ఇళ్ళ నుంచి రోడ్లపైకి వెళ్లేలా చేసింది మీరు కాదా ? రాజధాని గ్రామాలలో పండుగలు, పబ్బాలు లేకుండా ప్రజలను ఇబ్బంది పెట్టింది మీరు కాదా ? ప్రతిఫలం ఖచ్చితంగా ఇస్తారు. ప్రత్యక్షంగానో ,పరోక్షంగానో 300 మంది రైతులు రాజధాని ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయారు. అమరావతిలో ధ్వంస రచన పూర్తి చేసుకుని, ఉత్తరాంధ్ర ధ్వంస రచన కోసం ఋషికొండపైకి ముఖ్యమంత్రి వస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. హైకోర్టు తీర్పులను కాలదన్ని చీకటి జీవోల ద్వారా... దాదాపు 286 కోట్లతో ప్యాలెస్ నిర్మించుకోవటం లేదా ?ముఖ్యమంత్రి దొడ్డి దారి ప్రయాణాన్ని న్యాయస్థానాలు సుమోటోగా స్వీకరించాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రి వైఖరికి ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రజలు కూడా నమ్మే పరిస్థితులు లేవు...

**చంద్రబాబును జైల్లోనే చంపేస్తారా....!!**

దాదాపు 35 రోజులుగా రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉన్న చంద్రబాబు నాయుడు డిహైడ్రేషన్, చర్మ సంబంధ వ్యాధులతో బాధపడుతుంటే, సకల శాఖా మంత్రి సజ్జల అవాక్కులు, చవాక్కులు పేలుతున్నారు... జాగర్తగా మాట్లాడు. చంద్రబాబును జైల్లో బతకనిస్తారా ? లేదా జైల్లోనే చంపేస్తారా ? అని సజ్జలను సూటిగా అడుగుతున్నాను. చంద్రబాబుపై పెడుతున్న కేసులను, సాగుతున్న విచారణ పర్వాలను ప్రజలు మొగలిరేకులు , కార్తీక దీపం సీరియల్స్ తో పోలుస్తారా? చంద్రబాబు భద్రత, ప్రాణాలకు హాని పై ప్రజల్లో బలంగా అనుమానాలు ఉన్నాయి. వైయస్ వివేకానంద రెడ్డి, పరిటాల రవి, డాక్టర్ సుధాకర్ ఇలా ఎంతో మంది హత్యలకు కారణమైన మీకు, చంద్రబాబు హత్య కూడా పెద్ద పనేమి కాదని ప్రజలకు తెలుసు. "బాబు" ప్రాణాలకు ఎలాంటి హాని జరిగినా, దానికి మీరు, మీ ప్రభుత్వం భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు.

# గోవింద-గోపాల శిక్షణా తరగతులు




సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: సత్తెనపల్లి పట్టణంలోని శ్రీ సత్యసాయి ధ్యాన మందిరం లో గోవు, గీతా పరిశోధన ప్రచార ఆశ్రమం, ప్రొద్దుటూరు ఆశ్రమాధిపతి స్వామి శ్రీహరికృష్ణ ఆధ్వర్యంలో ఈ నెల 13 నుండి 15 వరకు గోవింద- గోపాల శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు. స్వామి శ్రీహరికృష్ణ పంచగవ్య చికిత్స ద్వారా సకలవ్యాధులను నయంచేసుకోవచ్చుని, గోమాతసేవ, గోమాతరక్షణ ద్వారా ఉపాధి అవకాశాలు పొందవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు జిగురు ప్రతాపసింహ శాస్త్రి మాట్లాడుతూ గోవు కదిలే వైద్యశాలని, గో ఉత్పత్తుల ద్వారా కేన్సర్, పక్షవాతం, కీళ్లనొప్పులు, థైరాయిడ్ వంటి దీర్ఘకాలవ్యాధులకు ఎటువంటి దుష్ఫలితాలులేని చికిత్సపొందవచ్చని,హిందూ సంప్రదాయంలో గోవుకు విశేషమైన స్థానం కల్పించబడినదని పేర్కొన్నారు. గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల గోసేవకులు దామోదర శ్రీనివాస్, శ్రీ వాసవి గోశాల కమిటీ సభ్యులు దేవరశెట్టి రవికుమార్, నాగరాజు, మోటమర్రి రాంబాబు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేటి నుంచి దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాలు



విజయపురిసౌత్, మేజర్‌న్యూస్: దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాలు నేటి నుంచి ప్రారంభమవుతున్న సందర్భంగా విజయపురిసౌత్ లోని మెయిన్ బజార్,సి టైప్ లోని ఆలయాల్లో అమ్మవారి విగ్రహాలను నెలకొల్పి మండపాలను సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దారు.ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించి శరన్నవరాత్రి ఉత్సవాలకు అమ్మవారి విగ్రహాలను ఆయా మండపాలకు భక్తులు తరలించారు.నేటి నుంచి దేవీ శరన్నవరాత్రుల మహోత్సవాలు ఆలయ కమిటీల ఆధ్వర్యంలో జరుపనున్నారు. నవరాత్రులలో ప్రతి రోజు ఒక్కొక్క అలంకరణ తో అమ్మవారికి పూజ కార్యక్రమాలు నిర్వహించనున్నారు.భక్తులు సౌకర్యార్థం ఆలయ కమిటీల ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లను సిద్ధం చేశారు.

## తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు: ప్రత్తిపాటి



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని, రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపునకు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని శనివారం మాజీమంత్రి, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు పిలుపునిచ్చారు. రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తు కోసం చంద్రబాబు మరోసారి ముఖ్యమంత్రి కావడం చారిత్రక అవసరమన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం చంద్రబాబు ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారెంటీ మేనిఫెస్టోను ఇంటింటికీ చేర్చాలన్నారు. చిలకలూరిపేట పట్టణానికి చెందిన పలువురు ప్రత్తిపాటి సమక్షంలో శనివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. తెదేపా బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు తన్నీరు పుల్లారావు ఆధ్వర్యంలో వడ్డెర కాలనీకి చెందిన తన్నీరు గోపితో పాటు మరో 10 కుటుంబాలు తెదేపాలో చేరాయి. వీరికి స్థానిక క్యాంపు కార్యాలయంలో ప్రత్తిపాటి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైకాపా పాలనలో ఆంధ్రప్రదేశ్ ఎలా మోసపోయిందో ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు ఆయన సూచించారు.

# పట్టణ ప్రాంతాలకు కూడా ఉపాధి హామీ పథకం అమలు చేయాలి




### జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి రవిబాబు

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: వర్షభావ పరిస్థితులు,సాగర్ కుడి కాలువకు సాగునీరు వదలక పోవడంతో సత్తెనపల్లి పట్టణంలోని వ్యవసాయ కార్మికులకు పనులు లేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితులు ఉన్నాయని, ఈ నేపథ్యంలో పట్టణాల్లో కూడా ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి రవిబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సిపిఎం చేపట్టిన "ప్రజారక్షణ బేరి" రెండవ రోజు పాదయాత్రలో ఆయన పాల్గొని పట్టణంలో పర్యటించారు. ఈ పాదయాత్ర పట్టణంలోని శాస్త్రి నగర్, చెంచు కాలనీ, వీరాంజనేయ నగర్, రాజుల కాలనీ ,పాత బస్టాండు, పార్కు రోడ్డు, బోయ కాలనీలలో పర్యటించి ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మాట్లాడుతూ శాస్త్రి నగర్, చెంచు కాలనీ లలోని ఎస్సీ, ఎస్టీలకు విద్యుత్తు మీటరు రీడింగు ప్రతి నెల నెల రోజులు దాటిన తర్వాత రీడింగ్ తీయడం వలన 200 యూనిట్లు దాటి వస్తుందనే పేరు తో ఉచిత విద్యుత్తును అమలు చేయడం లేదని స్థానిక ప్రజలు పాదయాత్ర బృందానికి విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా రవిబాబు మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులు, సాగర్ నీళ్లు రాకపోవడంతో పనులు లేక ఇప్పటికే వ్యవసాయ కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రాబోయే రోజుల్లో ఈ పరిస్థితి మరింత జటిలమయ్యే పరిస్థితి ఉందని ఈ కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సన్నద్ధం కావాలని ఆయన హెచ్చరించారు. ఒకవైపు సంక్షేమ పథకాలు ఇస్తున్నామని చెప్తున్న ప్రభుత్వం మరోవైపు నిత్యవసర వస్తువులు ధరలు పెంచి, పన్నులు భారాలు వేసి ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. ఈ విధానాలను తిప్పికొట్టేందుకు ప్రజానీకమంతా ఐక్యంమై సిపిఐఎం నిర్వహించే పోరాటాలలో భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ పాదయాత్ర కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి ధరణికోట విమల, నాయకులు కట్టా శివ దుర్గారావు, ఏ వెంకటనారాయణ, ఎం హరిపోతురాజు , కార్తీక్,ఇట్లాస్,ఏ వీరబ్రహ్మం, ఆర్ పురుషోత్తం, పి రామారావు, మునగాజ్యోతి పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన కలెక్టర్, ఎస్పీ



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఎన్నికలకు ఈవీఎంలు, వివి ప్యాట్స్ సిద్ధం చేసేందుకు సోమవారం ఉదయం నుండి ఫస్ట్ లెవెల్ చెకింగ్ ను బెల్ ఇంజనీర్ల ద్వారా నిర్వహించేందుకు సంబంధించి గుంటూరు ఆర్ డీ ఓ కార్యాలయ ఆవరణలోని ఈవియం గోడౌన్ వద్ద చేపట్టిన ఏర్పాట్లను శనివారం జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, జిల్లా ఎస్పీ ఆరీఫ్ హఫీజ్ తో కలిసి పరిశీలించారు. ఈవీఎం వివిప్యాట్ల ఫస్ట్ లెవెల్ చెకింగ్ సందర్భంగా పోలీస్ సిబ్బందిని ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్పీ జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి కి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కే చంద్రశేఖర రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకట శివరామి రెడ్డి, గుంటూరు పశ్చిమ తహశీల్దార్ సాంబశివరావు, డిస్టిక్ ఇన్ఫర్మేటిక్ ఆఫీసర్ బిమల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయానికి సంకెళ్లు' పేరిట నేడు తెదేపా నిరసన

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

'న్యాయానికి సంకెళ్లు' పేరిట మరో నిరసన కార్యక్రమానికి తెదేపా పిలుపునిచ్చింది. ఈ మేరకు ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ట్వీట్ చేశారు. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయించి, న్యాయానికి సంకెళ్లు వేసిన సీఎం జగన్ నియంతృత్వ పోకడలు దేశమంతా తెలిసేలా ఆదివారం (15న) రాత్రి 7 గంటల నుంచి 7.05 నిమిషాలు మధ్యలో చేతులకు తాడు లేదా రిబ్బను కట్టుకొని నిరసన తెలియజేయాలన్నారు. న్యాయానికి ఇంకెన్నాళ్లీ సంకెళ్లని నినదించాలని కోరారు. ఆ వీడియోలు ఫొటోలు సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేసి చంద్రబాబు ధర్మ పోరాటానికి మద్దతుగా నిలవాలని పార్టీ శ్రేణులను, అభిమానులను లోకేశ్ కోరారు.

## టిడిపి చేపట్టిన..
# న్యాయానికి సంకెళ్ళు..!!

(మొదటి పేజీ తరువాయి)

మరో వైపు ఎన్నికలకు కేడర్‌ను సిద్ధం చేస్తుంది. వైసిపి బలంగా కనిపిస్తున్న లోలోన అన్నీ లోసుగులు ఉన్నాయన్న విషయాన్ని టిడిపి గ్రహించింది. దీంతో నియోజక వర్గం ఇన్‌చార్జిలను అప్రమత్తం చేసింది. ఆపరేషన్ ఆకర్షుకు తెరతీసి అనేక మందిని వెలుపలికి రాకుండా పార్టీకి పని చేసే విధంగా చేసుకున్నారు. ఇదిలా వుండగా, పార్టీ కేడర్ స్పీడుగా ఉన్న క్రమంలో కొందరు నియోజకవర్గం ఇన్‌చార్జులు స్పీడుగా లేకపోవడం టిడిపికి మైనస్‌గా కన్పిస్తుంది. పార్టీ అధినేతను నెల రోజులగా జైలులో ఉన్న నేపథ్యంలో వివిధ దశలలో దగ్గరుండి ఆందోళన చేయాల్సిన పరిస్థితులలో కొందరు కేడర్‌కు అందుబాలో లేకుండా పోయారన్న ప్రచారం జోరుగా సాగుతోంది.కాగా, కేసులకు బయపడి కొందరు ముందుకు రాకుండా ఉన్నప్పటికీ ద్వితీయశ్రేణి కేడర్‌లో కొందరు పార్టీకి ఊపు తీసుకొస్తున్నారు. ముఖ్యంగా చంద్రబాబు అరెస్టు విషయాన్ని లైవ్‌లో ఉంచుతూనే రోజుకొకొ కార్యక్రమాన్ని రూపొందిస్తున్నారు. ఇప్పటి వరకు చంద్రబాబు అరెస్టుకు సంబంధించి సానుబూతి వచి&్చందన్న భావనలో ఉన్న టిడిపి అందుకు అనుగునంగా అడుగులు వేస్తుంది. తన సోషల్ మీడియా ద్వార విశ్వ వ్యాప్తం చేస్తున్న టిడిపి మీడియా ఎప్పటికప్పుడు వైసిపి చర్యలను ఎండగడు తోంది. చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో అనేక కార్యక్రమాలు చేసిన టిడిపి క్షేత్ర స్థాయిలో చంద్రబాబు భార్య భువనేశ్వరీ, నారా లోకేష్ భార్య నారా బ్రాహ్మని కూడా క్షేర స్థాయిలో పోరాటానికి దింపారు. దీంతో వారి సామాజిక వర్గంలో కసి పెరిగే టట్లు చేయగలిగారు అనటంలో ఏ మాత్రం సందేహం లేదు. ఒక వైపు చంద్రబాబు జైలులో ఇడ్డందులు పడుతున్నారని భువనేశ్వరీ చెపుతు ండగా, ఆయనకు స్టెరాయిడ్స్ ఎక్కిస్తున్నారని లోకేష్ ఆరో పిస్తున్నారు. దీంతో చంద్రబాబు ఆరోగ్యం పట్ల టిడిపి శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో జగన్ సర్కార్‌పై పోరాటాన్ని ఉదృతం చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలుసోంది. ఇందులో భాగంగా ఆదివారం న్యాయానికి సంకెళ్లు అనే నినాదంతో రాష్ట్ర వ్యాప్తంగా నిరసన పాటించాలని టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ పిలుపు నిచ్చారు. న్యాయానికి సంకెళ్ళు ఇంకెన్నాళ్లు అని నినదించడంతో పాటుగా ఎప్పటి కప్పుడు సోషల్ మీడియా షేర్ చేయాలని సూచించారు. రాష్ట్రంలో జరుగతోన్న పరిణామాలు దేశ వ్యాప్తంగా తెలియటంతో పాటుగా క్షేత్ర స్థాయిలో జరుగతున్న విషయాలు అందరికీ తెలియజేయాలన్న భావనలో టిడిపి ఉంది. ఇప్పటికే ప్రభుత్వం మారుతుందన్న సంకేతాలు ప్రజలకు ఇస్తున్న టిడిపి రాబో యేది తమ ప్రభుత్వమేనన్న భావనను కలిగించేందుకు మైండ్ గేమ్ కూడా చేపట్టింది. జగన్ సర్కార్ అధర్మానిక ఇపాల్పడుతుందని ధర్మాన్ని రక్షించడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కూడా పిలుపు నిస్తున్నారు. ఇక నుంచి దూకుడుగా వెళ్లాలని టిడిపి శ్రేణులకు పిలుపు నిచ్చినట్లుగా కన్పిస్తుంది.

# చంద్రబాబు ఆరోగ్యం పై నిజాలను దాస్తున్న ప్రభుత్వం - కోవెలమూడి

**గుంటూరు, మేజర్ న్యూస్ :** టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు గురించి ప్రజలకు వివరిస్తూ కరపత్రాల పంపిణి మరియు బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర (నానీ) ఆధ్వర్యంలో 22 డివిజన్ అధ్యక్షులు షేక్ నాగూర్ వలి నేతృత్వంలో శ్రీనివాసరావుపేట లోని పీర్ల చావిడి సెంటర్ లో నిర్వహించారు. ఇంటింటికి తిరిగి చంద్రబాబు ను అక్రమంగా అరెస్టు చేసారని, వాస్తవాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భముగా కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ..వైసీపీ అక్రమ కేసులలో రాజమండ్రి జైలులో ఉన్న టీడీపీ అధినేత శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్య తీవ్రంగా



దెబ్బతిన్నదని, దీని బయటపెట్టకుండా వైసీపీ ప్రభుత్వం నిజాలు దాచి, ఆయన ప్రాణాలకు హాని కల్గించేందుకు కుట్ర చేస్తుందని, దీనికి రాజమండ్రి ప్రభుత్వాసుపత్రి వైద్యుల నివేదికే నిదర్శనమని కోవెలమూడి రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. చంద్రబాబు ఆరోగ్య విషయం పై రాష్ట్ర గవర్నర్ కలుగజేసుకొని చంద్రబాబుకు మెరుగయిన వైద్యం అందేలా ఆదేశాలు ఇవ్వాలని కోవలముడి రవీంద్ర కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు షేక్ నాగూర్, క్లస్టర్ :చింతకాయల రామారావు, పరిశీలకుడు సింహాద్రి కనకాచారి, జిలాని, కరీం, గౌస్,నైజాం బాబు,వెంకట సాయి, కోలా మల్లిఖార్జున రావు,బత్తిన శ్రీనివాస రావు, ఖాజావలి, యెర్రిబోయిన శ్రీనివాసరావు, కొర్రపాటి శివ,నెల్లూరి శ్రీను, హుమాయున్, మస్తాన్ వలి, తాళ్ల వెంకటేష్ యాదవ్, ఈరేంటి వర ప్రసాద్, వేములపల్లి శ్రీరాం ప్రసాద్,కొమ్మినేని కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు

# దసరా ఉత్సవాలకు సర్వం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

నుంచి క్రమం తప్పకుండా చుట్టుగుంటలోని పోలేరమ్మ తల్లి దేవస్థానంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహొత్సవాలు జరుగుతున్న సంగతి అందరికీ తెలిసిందే. ఈ క్రమంలో 2023 ఉత్సవాలకు సంబంధించి ప్రత్యేకంగా రూపొందించిన బ్రోచర్‌ను స్థానిక పెద్దలు, దేవస్థానం కమిటీ సభ్యులు, జీడీసీసీ బ్యాంకు ఛైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనే యులుతో కలిసి ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి ఆవిష్కరించారు. అనంతరం లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, చుట్టుగుంటలో కొలువైన పోలేరమ్మ తల్లి అత్యంత మహిమాన్వితురాలని తెలిపారు. ఆమెకు ఉత్సవాలు జరపడం మొదలు పెట్టిన నాటి నుంచే ఈ ప్రాంతం అభివృద్ధి చెందడం మొదలైనట్లు చెప్పారు. ఈ ప్రాంత వాసులకే కాక చుట్టుపక్కల ప్రాంతాల భక్తులు కోరిన కోర్కెలు తీర్చే చల్లని తల్లి పోలేరమ్మ అని తెలిపారు.పోలేరమ్మ తల్లి దేవస్థానంలో 20వ శ్రీ దేవి శరన్నవరాత్రి మహొత్సవాలు ఈనెల 15వ తేదీ నుండి 23వ తేదీ వరకు అత్యంత ఘనంగా జరుగుతాయని ఆయన తెలిపారు. తొమ్మిది రోజుల పాటు పలు అలంకారములతో జగన్మాత దేదీప్యమానంగా భక్తులకు దర్శనమిస్తుందని చెప్పారు. శక్తి ప్రదాయని అయిన చుట్టుగుంట పోలేరమ్మ తల్లిని భక్తిశ్రద్ధలతో దర్శించి, అర్చించి, తరించవలసిందిగా ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతి సంవత్సరం ఈ ఉత్సవాలను దేవస్థానం భక్త బృందం, ఉత్సవ కమిటీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని ఆయన వివరించారు. అలాగే ప్రతిరోజు అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చనతో పాటు పలు ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు కొనసాగుతాయని వివరించారు. కార్యక్రమంలో గుంటూరు అర్బన్ బ్యాంకు డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, 24వ డివిజన్ కార్పొరేటర్ అడకా పద్మావతి, అంగడి శ్రీనివాస రావు, కుమ్మర కోటేశ్వరరావు, తుమ్మల నాగేశ్వర రావు, సాంబిరెడ్డి, కార్పొరేటర్ కాంద్రకుంట గురవయ్య, రెబ్బా రోశయ్య, సురసాని వెంకటరెడ్డి, తమ్మినేని వెంకటరెడ్డి, టెంట్ హౌస్ కొండలు, దొంతా బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# పడిసి వెన్నెల పసుపుకి పసుపు బోర్డు ఊతమిచ్చేనా..!!

(మొదటి పేజీ తరువాయి)

చెప్పగానే గుర్తుకువచ్చేది- గుంటూరు జిల్లాలోని లంక గ్రామాల రైతులే. ఎన్నో తుఫానులు, ఆటుపోట్లను ఎదుర్కొనిఇక్కడి రైతులు దశాబ్దాల తరబడి విస్తృతస్థాయిలో పసుపును సాగుచేస్తూ ప్రత్యేక గుర్తింపు పొందారు. మంగళగిరి నియోజకవర్గం దుగ్గిరాల, తెనాలి ,వేమూరు నియోజకవర్గాల్లోని పలు, ప్రాంతాల్లోనూ ఈ పంట సాగవుతోంది. 2022-23లో ఈ ప్రాంతంలో దాదాపు 15నుంచి 20వేల ఎకరాల్లో పసుపును సాగు చేయగా,60. వేల టన్నుల దిగుబడి వచ్చింది. రాష్ట్రంలో దీని వినియోగం ఎక్కువగా ఉంటుంది. నాణ్యత ఎక్కువగా ఉండటంతో

మిగిలిన దిగుబడి ఇతర రాష్ట్రాలు, విదేశాలకు వెళుతోంది. కొంతకాలంగా పసుపు సాగును అనేక సమస్యలు చుట్టుముడుతున్నాయి. ఒకవైపు ప్రకృతి వైపరీత్యాలు, మరోవైపు దుంపకుళ్లు, చీడపీడల ఉద్ధృతి పట్టిపీడిస్తున్నాయి. సాగు ఖర్చులు ఇబ్బడి ముబ్బడిగా పెరిగిపోయాయి. తొమ్మిది నెలలపాటు ఆరుగాలం శ్రమించి సాగుచేసినా దిగుబడులు అంతంతమాత్రంగానే ఉంటున్నాయి. సరైన గిట్టుబాటు ధర లభించక పసుపు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. 'లక్ష్మీ పంట'గా భావించే పసుపు ధర గత పదేళ్లలో గణనీయంగా తగ్గిపోయింది. చాలాసార్లు పెట్టుబడులైనా తిరిగి రావడంలేదు. పసుపు సుగంధద్రవ్యాల విభాగంలో ఉండటంవల్ల కనీస మద్దతు ధరకు భరోసా దక్కడంలేదు. ఫలితంగా గత పదేళ్లలో దీని సాగు లంక గ్రామాల్లో చాలావరకు తగ్గిపోయింది. మద్దతు ధర లభించకపోవడం పట్ల పసుపు రైతుల్లో ఆగ్రహం గూడుకట్టుకొంది. ఈ విషయమై వారు అనేక రూపాల్లో నిరసన వ్యక్తం చేశారు. దాంతో పసుపు పంటకు మద్దతు ధర, మార్కెటింగ్ వసతి, ఎగుమతి అవకాశాల కోసం ప్రత్యేకంగా జాతీయ పసుపు బోర్డును ఏర్పాటు చేయాలనే డిమాండ్ తెరమీదకు వచ్చింది. 2019 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా దీనికోసం తెలంగాణలోని నిజామాబాద్ లోక్‌సభ స్థానానికి 178 మంది రైతులు నామినేషన్లు వేసి దాదాపు లక్ష ఓట్లు సాధించారు! దాంతో పసుపు బోర్డు ఏర్పాటు అంశం ఎంతో ఆసక్తి రేకెత్తించింది. ఇదిలా ఉండగా కేంద్రం రైతుల ప్రయోజనాలు, పరిశోధనలు, గిట్టుబాటు ధర వంటి అంశాలతో పాటు... పసుపు సహా 52 సుగంధ ద్రవ్యాల కోసం 1987లో కొచ్చిలో సుగంధ ద్రవ్యాల బోర్డును ఏర్పాటుచేసింది. అయినప్పటికీ, పసుపు పంటకు తగిన ప్రాధాన్యం దక్కడంలేదని రైతులు వాపోయారు. కాఫీ, తేయాకు, పొగాకు పంటలకు ఉన్నట్లే పసుపు పంటకూ ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేస్తూ వచ్చారు. నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు చేయాలంటూ రైతులు ఏళ్ల తరబడి ఉద్యమించారు. ఈ నేపథ్యంలోనే తెలంగాణలో జాతీయ పసుపు బోర్డును ఏర్పాటు చేస్తామని ఇటీవల పాలమూరు సభలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. తదనుగుణంగా కేంద్ర మంత్రిమండలి ఆమోదముద్ర వేయడంతో కేంద్ర వాణిజ్య పరిశ్రమలశాఖ తెలంగాణలో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటుకు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో పసుపు రైతుల దశాబ్దాల కల నెరవేరినట్లయింది. పసుపు, అనుబంధ ఉత్పత్తులపై అవగాహనను, వినియోగాన్ని పెంచడం... మార్కెటింగ్, రవాణా, ఎగుమతి అవకాశాలను వృద్ధి చేయడంతో పాటు పరిశోధన, అభివృద్ధి కార్యకలాపాలను ప్రోత్సహించేందుకు జాతీయ పసుపు బోర్డు ఇతోధికంగా తోడ్పడుతుంది. అంతర్జాతీయ స్థాయి నాణ్యత, ఆహార భద్రత ప్రమాణాలతో కూడిన పసుపు ఉత్పత్తులను తయారు చేసేందుకూ దోహదపడుతుంది. రైతులు, ఉత్పత్తిదారుల్లో నైపుణ్యాభివృద్ధి, సామర్థ్యం పెంపుదలకు ఈ బోర్డు ప్రత్యేకంగా దృష్టి సారించనుంది.

**పటిష్ఠ ప్రణాళికలతోనే...**

భారత్ నుంచి పసుపు ఎగుమతులు 2030 నాటికి సుమారు రూ.8330 కోట్లకు చేరతాయని అంచనా. పసుపు రైతులు ఏళ్ల తరబడి ఒకే రకమైన విత్తనాలను సాగు చేస్తున్నారు. దుంపకుళ్లు, చీడపీడలు, ప్రతికూల వాతావరణ పరిస్థితులను తట్టుకుని... నాణ్యమైన కర్క్యుమిన్ కలిగి, అధిక దిగుబడులను ఇచ్చే కొత్త వంగడాలను అభివృద్ధి చేసుకోవడం ఎంతో అవసరం. ఇటువంటి విత్తులను తక్కువ ధరకే పసుపు రైతులకు అందించాలి. ఆ దిశగా భారత వ్యవసాయ పరిశోధనా మండలి, వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయాలను సమన్వయపరచాలి. వాటి సాయంతో వినూత్న పరిశోధన-అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలి. పసుపు దుంపలను తవ్వడం, ఉడకబెట్టడం, ఆరబెట్టడం, కొమ్ములను వేరుచేయడం వంటి ప్రక్రియల్లో ఆధునిక పద్ధతులపై రైతులకు శిక్షణ ఇవ్వాలి. ఒడిశాలోని కందమాల్, తమిళనాడులోని ఈరోడ్, మహారాష్ట్రలోని సాంగ్లీ రకాలకు భౌగోళికపరమైన గుర్తింపు ఉంది. ఇటువంటి ప్రత్యేక రకాల సాగు పట్ల దృష్టి సారించాలి. పసుపు పంట సమగ్రాభివృద్ధికి, రైతుల శ్రేయస్సుకు పటిష్ఠ ప్రణాళికలను రూపొందించి, చిత్తశుద్ధితో అమలు చేయాలి. అప్పుడే- పసుపు సాగు సిరులు కురిపిస్తుంది. ఆ దిశగా జాతీయ పసుపు బోర్డు ముందడుగు వేయాలని ఆశిద్దాం.

**ప్రపంచవ్యాప్త గిరాకీ...**

పసుపు దుంపల్లో 'కర్క్యుమిన్' అనే పదార్థం ఉండటంవల్లే అవి బంగారు వర్ణంలో ఉంటాయి. అంతర్జాతీయ విపణిలో అత్యంత గిరాకీ కలిగిన ఈ తరహా పసుపు తెలంగాణలో ఉత్పత్తి అవుతుంది. దీన్ని సాగుచేస్తే బంగారం పండించినట్లేనని గతంలో రైతులు గొప్పగా చెప్పుకొనేవారు. అందుకు తగ్గట్లే 2011లో తులం బంగారం రూ.16,000 ఉండగా, క్వింటాలు పసుపు కూడా అంతే ధర పలికింది! పసుపు సాగు చేయడానికి ఎకరానికి సుమారు 75 వేల రూపాయల వరకు ఖర్చవుతోంది. సుమారు పదహారు క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. బాగా పండితే దిగుబడి పాతిక క్వింటాళ్ల వరకు ఉంటుంది.

# ప్రజల అవసరాలకు అనుగుణంగా వైఎస్సార్ సీపీ పరిపాలన:బొల్లా



వినుకొండ మేజర్‌న్యూస్: ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సహాయసహకారాలతో వినుకొండ నియోజకవర్గ ప్రజలకు మంచి పరిపాలన అందిస్తున్నామని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శనివారం జరిగిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అను గుణంగా అన్నివిధాలా సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. వినుకొండలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణంతో పాటు త్వరలోనే రూ.2కోట్ల నిధులతో నిర్మించిన ట్రామాకేర్ సెంటర్‌ను ప్రారం భించనున్నట్లు చెప్పారు. అలాగే పట్టణ ప్రజలకు శాశ్వత తాగునీటి పరిష్కారంతో పాటు మున్సి పల్ స్టేడియం. షాపింగ్ కాంప్లెక్సు, కోల్డ్ స్టోరేజీలు. ఘాట్ రోడ్డు నిర్మాణం. గుండ్లకమ్మ నదిపై వంతెనలతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినట్లు చెప్పారు. విను కొండ నియోజకవర్గాన్ని ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి సహాయసహకారాలతో రాష్ట్రంలోనే నియోజకవర్గానికి పేరు తీసుకొస్తామన్నారు. రీసర్వేలో భాగంగా నియోజ కవర్గంలో 75శాతం పనులు పూర్తయ్యాయని అప్పాపురం, తిమ్మాపురం, కొండ్రప్రోలు, గుమ్మనంపాడు, అంగలూరు, నాగులవరం, శివాపురం అగ్రహారం భూములు కూడా సర్వే చేయించి త్వరలోనే హక్కులు కల్పించనున్నట్లు చెప్పారు. నిజాయితీగా, నిస్వార్థంగా ప్రజలకు సేవ చేస్తున్నట్లు చెప్పారు. మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఏకంగా పంట కాలువను ఆక్రమించి గెస్ట్ హౌస్ నిర్మించా రని, నవదీప్ ప్లాంట్ బయోటెక్ పేరుతో 491 ఎకరాల్లో ప్రభుత్వ భూములను కలుపుకున్నారని తెల్లబాడు గ్రామంలో కూడా దక్రా అగ్రిటెక్ పేరుతో భూములు కబ్జా చేశారని తెలిపారు. హత్యా రాజకీ యాలు. నీచరాజకీయాలకు అల వాటు పడిన మాజీ ఎమ్మెల్యే జీవీ వినుకొండలో తాను చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ఒక వైపు టీడీపీ నాయకులతో అసత్య ప్రచారాలు చేయించడం, సోషల్‌మీడియా వేదికగా తప్పుడు పోస్టు చేయడం తప్ప చేసిందేమీ లేదన్నారు. సాగర్ జలాలతో తాగునీటి చెరువులను నింపుతుంటే ఇంకా సాగర్ జలాలు రాలేదని తప్పుడు ప్రచారం చేయడం ఏమిటని ప్రశ్నించారు. శివశక్తి ఫౌండేషన్ పేరుతో అనేక అక్రమాలకు తెరలేపారని, కేవలం నిధుల కోసమే ఫౌండేషన్ ను నడుపుతున్నారన్నారు. అంధత్వ నివారణ సంస్థ వారు ఇచ్చే నిధులను కూడా తన సొంత ఖాతాలో వేసుకొని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. శివశక్తి బయోటెక్ పేరుతో అనేక రాష్ట్రాల్లో బయో ఎరువుల పేరుతో నకిలీ ఎరువులు అమ్మి రైతుల పొట్ట కొట్టారని విమర్శించారు. ప్రజలు అంతా గమనిస్తున్నారని రానున్న రోజుల్లో తగిన రీతిలో బుద్ది చెబుతారని అన్నారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ అనుమోలు నాసరరెడ్డి, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు గుండాల స్వెనోమ్, మాజీ ఎంపీపీ ములకా రామతులసిరెడ్డి. పార్టీ నాయకులు ఒంటేరు ఆంజనేయులు, విత్తి గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎండిపోతున్న పంటలు కాపాడాలి

**రాష్ట్ర హక్కులను తెలంగాణాకు తాకట్టు పెడుతున్న వైసిపి**
**విలేకరుల సమావేశంలో ఏపి రైతు,కౌలు రైతు సంఘాల నాయకులు**



నరసరావుపేట ప్రతినిధి,మేజర్ న్యూస్: ఖరీఫ్ లో రైతులు సాగు చేసిన పంటలు తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఎండిపోతున్నాయని పంటలను కాపాడేందుకు ప్రభుత్వం స్పందించి డెడ్ స్టోరేజ్ లో ఉన్న నీటిని మోటార్ల ద్వారా తోడి పంటలకు నీటిని అందించాలని పల్నాడు జిల్లా ఏపి రైతు,కౌలు రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక కోటప్పకొండ రోడ్డులోని పల్నాడు విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి గోపాలరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రరాష్ట్ర ప్రయోజనాలు తెలంగాణకు తాకట్టు పెట్టిన నేపథ్యంలోనే ఎడమ కాలువ ద్వారా తెలంగాణ రాష్ట్రానికి సాగు నీరు విడుదల చేశారని రాష్ట్రంలో పంటలు ఎండిపోతున్నా కనీసం ఆరుతడికి కూడా నీరు ఇవ్వలేని నిస్సహాయ స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని ఎద్దేవాచేశారు. సాగు నీరు ఇవ్వలేమని ఆరుతడి పంటలు వేసుకోవాలని చెప్పిన రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు ఎండిపోతున్న పంటలను చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

జిల్లాలో 5.12 లక్షల ఎకరాల సాగు భూమి ఉండగా 3లక్షల ఎకరాలకు లోపుగా సాగు చేశారని 2.40 లక్షల ఎకరాల భూమి బీడుగా ఉందన్నారు. రబీకి ముందు కురిసిన ఒక మోస్తరు వర్షానికి ఆరుతడి పంటలకు నీరు ఇస్తామని ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలని అధికారులు చెప్పడంతో అధిక సంఖ్యలో రైతులు మిర్చి సాగు చేపట్టారన్నారు.రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబును గడప గడపలో సాగు నీరు గురించి ప్రజలు ప్రశ్నిస్తే మీరు ఏ పార్టీ అని ఎదురు మాట్లాడడంతో పాటు దుర్భాషలాడుతున్నా రన్నారు. ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికలు విడుదల చేసి రైతులకు భరోసా కల్పించిన దాఖలాలే లేవన్నారు. గ్రామాలలో ఉన్న రైతు భరోసా కేంద్రాలు ఉత్సవ విగ్రహాలుగా మిగిలిపోయాయన్నారు. కౌలు రైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు కామినేని రామారావు,రైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి బాలకృష్ణ లు మాట్లాడుతూ ప్రస్తుతం పల్నాడు జిల్లాలో కరువు తాండవిస్తున్న నేపథ్యంలో పల్నాడు జిల్లాను కరువు జిల్లా ప్రకటించాలన్నారు. రాష్ట్రంలో 13జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ప్రస్తుతం ఖరీఫ్ లో పంటలు సాగు చేసిన రైతులలో అధిక శాతం కౌలు రైతులు ఉన్నారన్నారు. ముందస్తు కౌళ్ళు చెల్లించి ఏ పంటలు వేయాలో అర్థం కాక అయోమయంలో ఉన్నారన్నారు. పల్నాడు జిల్లాలో ఉన్న సాగు భూమిలో 65 శాతంపైగా కేవలం వరి సాగుకు మాత్రమే అనుకూలమని సాగర్ జలాలు లేకపోవడంతో చాలా వరకు సాగు భూములు బీళ్లుగా మారాయన్నారు. ఎండిపోతున్న పంటలకు నీరు ఇచ్చి పంటలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం, అధికారులపై ఉందని తక్షణమే సాగుకు నీరు విడుదల చేయకపోతే కలిసొచ్చే రైతు సంఘాల ఆధ్వర్యంలో రైతులను ఐక్యం చేసి పోరాటం చేస్తామని హెచ్చరించారు.

# బాబుకు ప్రాణహాని

ఈపూరు మేజర్‌న్యూస్ : మండలంలోని ముప్పాళ్ళ గ్రామంలో గ్రామంలో శనివారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ,బాబు తోనే నేను అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటింటికి తిరిగి పార్టీ వలన జరిగే అభివృద్ధి కార్యక్రమాల గురించి కరపత్రాలు పంచి వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు మాట్లాడుతూ చంద్రుడు లాంటి చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి సాక్షాలు లేకున్నా 36 రోజులుగా మానసిక శోభకు గురి చేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్న ఈ ప్రభుత్వానికి హెచ్చరిక చేస్తున్నాను. బాబుకి ప్రాణానికి హాని ఉందని ప్రాణానికి ఏమైనా జరిగితే పూర్తి బాధ్యత ప్రభుత్వ భరించాల్సి ఉంటుందని, ప్రాణాన్ని జరిగితే రాష్ట్రం రావణ కష్టమవుతుందని అన్నారు.అక్రమంగా ఆధారాలు లేకుండా బాబుని అరెస్టు చేయడం ఎంతో అమానుషమ న్నారు. జైల్లో బాబుకు ఏమైనా జరిగితే ఈ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అన్నారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం అప్రమత్తమై బాబు ఆరోగ్యం పై తగిన చర్యలు తీసుకుని ట్రీట్మెంట్ చేయాల్సిందిగా డిమాండ్ చేస్తున్నామ న్నారు.ఈ కార్యక్రమంలో విడతలపాటి అనమయ్య, దండి కోటేశ్వరరావు,దండి సురేష్, కంచెపాటి చంద్ర రావు, సూర్య వెంకట నరసయ్య,ఓట్ల కోటయ్య, దేవి కోళ్ల లక్ష్మీనారాయణ, పులుకూరి శ్రీనివాసరావు సూరి కోటయ్య తదితరులు పాల్గొన్నారు.



# సాగర్ కుడి కాలువకి వెంటనే నీరు ఇవ్వండి: కొమ్మాలపాటి



పెదకూరపాడు మేజర్‌న్యూస్: ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్లో సాగర్ కుడికాలువ నుండి ఇంతవరకు సాగునీరు విడుదల చేయలేదని వెంటనే నీటిని విడుదల చేయాలని పెదకూరపాడు మాజీ శాసనసభ్యులు కొమ్మలపాటి శ్రీధర్ పేర్కొన్నారు. శనివారం విడుదల చేసిన ఒక ప్రత్యేకత ద్వారా ఆయన మాట్లాడుతూ లక్షల ఎకరాల్లో మాగాణి సాగు లేక మాగాని భూమి బీటి భూములుగా మారాయి అని ఈ సంవత్సరం వర్షాలు తక్కువగా ఉన్నందున మెట్ట పంటలైన పత్తి మిర్చి పసుపు కంది మొదలైన పంటలు సాగు చేసి ఉన్నారని పెదకూరపాడు నియోజకవర్గంలో మిర్చి సుమారు 25 వేల ఎకరములు వేసినారని మిర్చి మొక్క ఒకటి రెండు రూపాయలు చొప్పున కొని ఎకరానికి ఇప్పటికే సుమారు 40 వేల రూపాయలు ఖర్చు చేసి నీరు లేక పంట ఎండిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు..రైతులు బావుల ద్వారా వాగుల ద్వారా సుమారు మూడువేల నుండి నాలుగు వేల అడుగుల వరకు పైపుల ద్వారా ఇంజన్లతో మిర్చికి నీరు పెడుతున్నారు మిర్చి ఫైర్ నాటుటకు బిందెల ద్వారా నీరు మోసి పైరు నాటుతున్నారని అయినా నీరు అందుబాటులో లేని పొలాలు కాలువలో నీరు లేక ఎండిపోతున్నాయన్నారు.మిర్చి కౌలు రైతులు రేటు ఆశాజనకంగా ఉన్నందున ఎకరానికి 30 వేల నుండి 40000 రూపాయలు ముందుగా కవులు చెల్లించి పూర్తిగా నష్టపోవుచున్నారని తెలిపారు.సాగర్ కుడికాలువకు గత ఐదు సంవత్సరముల నుండి రిపేర్ లేనందువలన తూటాకుతో గడ్డితో పూడిక వేసి కాలువలో నీరు నడిచే పరిస్థితి లేదని కనీసం పొలము వెళ్లిన పశువులకు త్రాగటానికి నీరు లేక పశువులు కూడా ఇబ్బంది పడుతున్నవి అన్నారు. సాగర్ డామ్ యందు 152 టీఎంసీలు నీరు ఉండి ఖరీఫ్ పంటకు ఆరు తడులుగా వంతుల వారీగా నీరు ఇస్తామని ఇప్పటికీ సాగు నీరు ఇవ్వలేదని చెప్పారు.రైతు పక్షపాతి అని చెప్పుకొనుచున్న ఈ గవర్నమెంట్ వారు ఇంతవరకు నీరు ఇవ్వక రైతులు ఎన్నో అష్ట కష్టాలకు గురి చేస్తూ వారిని మభ్యపెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈ సంవత్సరం వర్షాలు తక్కువగా ఉన్నందున పైర్లు ఎండిపోవుచున్నందున సాగర్ కుడి కాల్వకి నీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు . ఆలస్యంచేసినందువలన పైర్లు పూర్తిగా ఎండిపోయి రైతు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకునే ప్రమాదం ఉంది కావున గవర్నమెంట్ వారి వెంటనే కుడి కాల్వకి వంతుల వారీగా నైనా సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## విద్యార్థులు సెలవులలో గ్రంధాలయంని వాడుకోవాలి

ఈపూరు మేజర్‌న్యూస్: విద్యార్థులు దసరా సెలవులు నందు గ్రంథాలయాలను ఉపయోగించుకొని జ్ఞాన సముపార్జన పెంపొందించుకోవాలని ఈపూరు శాఖ గ్రంథా లయ అధికారి గంటా శ్రీనివాసరావు శనివారం అన్నారు. మండలంలోని ఈపూరు శాఖ గ్రంథాలయము నందు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు గ్రంథాలయంలో వివిధ కార్యక్రమాలు పొందుపరచడం జరిగిందన్నారు.ఈనెల 14వ తారీఖు నుండి 24 వ తారీకు వరకు ఉదయం 8 గంటల నుండి 8:30 వరకు స్టోరీ ప్రిపేరింగ్ 8:30 నుండి పది గంటల వరకు గ్రంథాలయంలో పుస్తకాలు పఠనం 10 నుండి 10:10 వరకు విరామం 10బి10 నుండి 10:30 వరకు పుస్తక సమీక్ష 10:30 నుండి 11 వరకు కథలు చెప్పటం 11 గంటల నుండి 12 గంటల వరకు స్పోకెన్ ఇంగ్లీష్, డ్రాయింగ్, పెయింటింగ్ మొదలగు అంశాల్లో శిక్షణ ఇవ్వ బడుతుందన్నారు. విద్యార్థిని విద్యార్థులు అందరూ గ్రంథాలయం ను ఉపయోగించు కొని దసరా సెలవులను జ్ఞాన సమపార్జనకు, మనో విల్లాసానికి ఉపయోగించు కోవాల్సిందిగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించవలసిందిగా ఆయన కోరారు.

## రోడ్డు మార్జినా...డంపింగ్ యార్డా



పిడుగురాళ్ళ,ప్రతినిధి, మేజర్‌న్యూస్: శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పిడుగురాళ్ళ పట్టణానికి రావాలంటే ముఖద్వారంలోనే ముక్కు మూసుకుని రావలసిన పరిస్థితులు పిడుగురాళ్ల పట్టణంలో ఏర్ప డ్డాయి. రోడ్డుమార్జిన్లు దోమల పెంపక కేంద్రాలుగా ఏర్పడుతున్నాయి. పిడుగురాళ్ల నుండి హైదరాబాద్ హైవే రోడ్డులో బస్టాండు అనంతరం ఉన్న బ్రిడ్జి తరువాత రోడ్డుకు ఇరువైపులా వాడేసిన కొబ్బరి బోండాలు.. చికెను,మటను, వేస్ట్ మెటీరియల్ తోపాటు చనిపోయిన కుక్కల కలేబరాలు,అక్కడ పారవేయడం జరుగుతుంది.వీటివల్ల దుర్వాసన వెదజల్లుతున్నాయి. ఈ దుర్వాసనకు కోత వేటు దూరంలో ఉన్న కళ్యాణి హరివిల్లు. వెంకటాద్రి అపార్ట్మెంట్లలో నివాసముంటున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. జగనన్న స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ అంటే ఇదేనా అని ప్రజలు గుసగుసలాడుతు న్నారు. ఇప్పటికైనా పిడుగురాళ్ల మున్సిపాలిటీకి సంబంధించిన ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని అక్కడి ప్రజలు కోరుతున్నారు.

# దుర్మార్గపు పాలన అంతమొందాలి




**రాజధాని అమరావతి టిడిపి నేతలు నినాదం సంఘీభావం కలిగిన రాజధాని రైతులు**

తుళ్లూరు మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ శనివారం మండల కేంద్రంలో నిరసన ర్యాలీ నిర్వహించారు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దనేకుల వెంకట సుబ్బారావు నేతృత్వంలో తుళ్లూరులోని శ్రీ రాముల వారి గుడి వద్ద నుండి లైబ్రరీ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు తెలుగు దేశం పార్టీ శ్రేణులు కార్యక ర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని వైసీపీ దుర్మార్గపు పాలన అంత మొందించాలని నినాదాలు చేశారు అన్యాయం గా అక్రమంగా చంద్రబాబు నాయుడు అరెస్ట చేయటమే కాకుండా సరైన వైద్య సదుపాయాలు లేకుండా కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న ఈ దుర్మార్గపు సైకో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తగిన గుణపాఠం చెప్పాలని డిమాండ్ చేశారు అదేవిధంగా అమరావతి రైతులు జేఏసీ నేతలు పాల్గొని చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ సంఘీభావం ప్రకటించారు అమరావతి రైతులకు కౌలు పరిహారాన్ని అందించకుండా వేధిస్తున్నారని అదేవిధంగా తెలుగుదేశం పార్టీ నేతలను అక్రమ ంగా కేసులు బనాయిస్తూ రాష్ట్రాన్ని రావణకాష్టం చేస్తున్న ఈ దుర్మార్గ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి చరమగీతం పాడాలని టిడిపి నేతలు పేర్కొన్నారు అదేవిధంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకుండా ఉద్యోగ కల్పన లేకుండా అదో గతి పాలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి రానున్న ఎన్నికలలో తగిన శాస్తి జరుగుతుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు మహిళా రైతాంగం అమరావతి రైతులు పెద్ద ఎత్తున పాల్గొని సైకో పోవాలి సైకిల్ రావాలి చేతగాని ముఖ్యమంత్రి దిగిపోవాలి అంటూ నినాదాలు చేశారు.

# దక్షిణ భారత కరాటే ఛాంపియన్‌షిప్‌లో పతకాలను సాధించిన విఐటి విద్యార్థులు

తుళ్లూరు మేజర్ న్యూస్ : విశాఖపట్నంలో జరిగిన జాతీయ స్థాయి ఇన్విటేషనల్ సౌత్ ఇండియన్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో విఐటి -ఏపీ విశ్వవి ద్యాలయ విద్యార్థులు తమ మార్షల్ ఆర్ట్స్ నైపుణ్యా న్ని ప్రదర్శించి రెండు రజత, ఒక కాంస్య పతకాన్ని సాధించారు. బి.టెక్ రెండవ సంవత్స రం చదువుతున్న వతనేష్ శర్మ బ్లాక్ బెల్ట్ కాటా విభాగంలో రజత పథకం, బీటెక్ మూడో సంవత్స రం చదువుతున్న జాన్ శామ్యూల్ ఆరెంజ్ బెల్ట్ కాటా విభాగంలో రజత పథకం, మరియు బి.టెక్ రెండవ సంవత్సరం చదువుతున్న సాయి గణేష్‌కు ఆరెంజ్ బెల్ట్ కాటా విభాగంలో కాంస్య పతకం సాధించారు. ఈ సందర్భంగా విఐటి-ఏపి విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాఎం ఎస్.వీ.కోటారెడ్డి మాటా ్లడుతూ కరాటేలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రెండు రజత మరియు ఒక కా ంస్య పతకాలను సాధించిన విద్యార్థుల ను అభినందించారు. ప్రతిభ కనబరిచే విద్యార్థులను విశ్వవిద్యాలయం ఎల్లప్పు దూ ప్రోత్సహిస్తోందని తెలియచేసారు.



కరాటేలో ఇంకా ఎన్నో పతకాలను సాధించాలని విద్యార్థులను ఆశీర్వదించారు.

# దసరా సెలవులకు ఊరెళ్తున్న ప్రజలు ముందు జాగ్రత్తలు పాటించాలి

## పొన్నూరు అర్బన్ సీఐ కాజా అల్తాఫ్ హుస్సేన్
## అనుమాన స్పదంగా సంచరిస్తున్న వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్ : దసరా సెలవులకు ఊరు వెళ్తున్న వారు ముందు జాగ్రత్తలు పాటించాలని పొన్నూరు అర్బన్ సిఐ ఎండి కాజా అల్తాఫ్ హుస్సేన్ శనివారం పట్టణ ప్రజలకు పలు సూచనలు చేశారు. మీ విలువైన బంగారు, వెండి, నగదు ను సాధ్యమైనంత వరకు బ్యాంకు లాకర్లలో భద్రపరుచు కోవాలని తెలిపారు . మీరు మీ ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్తున్నారా .! అయితే మీ సమీప పోలీసుస్టేషన్ లో సమాచారం ఇవ్వాలని ఆయనతెలిపారు .దొంగతనాలు జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామని తెలిపారు. దసరా పండుగ సెలవుల నేపథ్యంలో సొంత ప్రాంతాలకు వెళ్ళే ఆయా కాలనీ, అపార్టు మెంట్ వాసులు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఇళ్ళకు తాళం వేసి సొంత గ్రామాలకు వెళ్లే వారు ఇళ్ళల్లో బంగారు ఆభరణాలు, వెండి వస్తువులు, డబ్బులు ఉంచవద్దని తెలిపారు. విలువైన వస్తువులను బ్యాంకు లాకర్లలో గానీ, లాకర్లు లేని వారు వాటిని తమ తెలిసిన వారి ఇళ్ళల్లో లేదా బంధువుల ఇళ్ళల్లో భద్రపరుచు కోవాలన్నారు. దొంగతనాలు జరగకుండా గస్తీ పోలీసులు ఆయా ప్రాంతాలలో రాత్రి వేళ ప్రత్యేక నిఘా ఉంచుతారని ఆయన తెలిపారు. ఇళ్ళల్లో నగదు, బంగారు, వెండి, ఇతర విలువైన ఆభరణాలు ఉంచుకో రాదని ఆయన కోరారు. కొందరు తమ బ్యాగుల్లో నగదు, బంగారు , ఇతర ఆభరణాలను ఉంచుకుని బస్సుల్లో , ఇతర వాహనాలలో ప్రయాణం చేసే సమయంలో దొంగతనాలు జరిగే అవకాశం ఉందన్నారు. ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్లు, కార్పెంటర్లు, గ్యాస్ స్టవ్ రిపేర్ పేరిట అపార్ట్మెంట్ లకు వచ్చే అనుమానిత వ్యక్తులను అనుమతించ కూడదన్నారు. కాలనీలలో ఎవరైనా అనుమానాస్ప ద వ్యక్తులు తిరుగుతూ వుంటే సమీప పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలి. లేదా డయల్ 100 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ద్విచక్రవాహనాలకు తాళాలు వేయటంతో పాటు వీలైతే చక్రాలకు కూడా చైన్ లు కూడిన తాళం వేయటం మంచిదన్నారు. సాధ్యమైనంతవరకు పట్టణ వాసులు తమ ఇండ్లకు సి.సి. కెమెరాలను అమర్చుకోవాలని కోరారు. సీసీ కెమెరాలు అన్ లో ఉండే విధంగా చూసుకోవాలి. సెలవుల్లో ఊర్ల కు వెళు తున్న వారు ఇంటి బయట, ఇంటిలో కనీసం 1, 2 లైట్లు వేసి వుంటే మంచిదన్నారు. ఇంటికి ఇరువైపులా నమ్మకమైన వారు ఉంటే మీరు ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తూ ఉండమని చెప్పి వెళ్లాలని తెలిపారు. ఆయా కాలనీల సంక్షేమ సంఘాలు ఈ పండుగ సెలవులు ముగిసే వరకు రాత్రి సమయాల్లో గస్తీని ఏర్పాటు చేసుకుంటే దొంగతనాలు అరికట్ట వచ్చున్నారు. మీ ఆభరణాలను మెరుగు పెడతాం అని, తక్కువ రేటుకు బంగారం, వెండి నగలను అమ్ముతాము అని ఇళ్ళ దగ్గరకు వచ్చే వారి పట్ల అప్రమత్తంగా అని తెలిపారు. అపార్ట్మెంట్ కాంప్లెక్స్ వారు, మార్కెట్లు, ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణములలోనూ అన్ని వ్యాపార సముదాయాలలో 24%ఇ%7 సెక్యూరిటీ గార్డులు, వాచ్ మెన్ లను విధిగా నియమించుకోవాలని తెలిపారు. సిసి కెమెరాలను అమర్చుకుంటూ తగిన జాగ్రత్తలు పాటిస్తూ దొంగతనాలను అరికట్టడానికి జిల్లా ప్రజలు పోలీసులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అత్యవసర సమయాలలో డయల్ - 100 లేదా 112 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని అర్బన్ సీఐ కాజా అల్తాఫ్ హుస్సేన్ కోరారు.

# లరించిన వాద్య సంగీత విభావరి



గుంటూరు కల్చరల్, మేజర్ న్యూస్: స్థానిక బృందావన గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణ అన్నమయ్య కళావేదికపై శనివారం డాక్టర్ మంగళంపల్లి బాలమురళీకృష్ణ ప్రభుత్వ సంగీత నృత్యపాఠశాల వాద్య సంగీత విభావరి కార్యక్రమం జరిగింది. తొలుత ఆలయ కమిటీ సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కుమారి ఎమ్.ఎస్.ఎస్.ఎన్.జె. మాల్మోస్ వీణపై పలు కీర్తనలను పలికించగా, కుమారి వై.భావన తమ గాత్రంతో పలు వాగ్గేయకార కీర్తనలను ఆలపించి ఆహుతులను ఆకట్టుకున్నారు. వీరికి మృదంగంపై బి.సురేష్‌బాబు, వయెలిన్‌పై కుమారి ఎన్.లక్ష్మీజయతి వాయిద్య సహకారం అందించారు. కార్యక్రమాలను కళాశాల అధ్యాపకులు పర్యవేక్షించారు. కార్యక్రమం అనంతరం దేవాలయ పాలకవర్గం వారు కళాకారులకు స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

# చంద్రబాబు కోలుకోవాలని బాప్టిస్ట్ చర్చిలో ప్రార్థనలు



మంగళగిరి మేజర్ న్యూస్: టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులు నుంచి ఆయన కడిగిన ముత్యంలా బయటకు రావాలని, ఆయన ఆరోగ్యం కోలుకోవాలని, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని కోరుకుంటూ మంగళగిరి మండలం, నిడమర్రు గ్రామంలో తెలుగు బాప్టిస్ట్ చర్చిలో టీడీపీ నాయకులు పార్థనలు నిర్వహించారు. క్రిస్టియన్ సెల్ నాయకులు, గ్రామ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు యర్రగుంట్ల భాగ్యరావు మాట్లాడుతూ మహానుభావులు సాధించిన స్వాతంత్ర్యం ఏపీలో కాలరాయబడుతున్నదన్నారు. బీఆర్ అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగ హక్కులు నేడు హరించబడుతున్నాయన్నారు. ఎవరూ స్వేచ్ఛగా మాట్లాడే పరిస్థితులు లేవని, భావాలను కూడా వెలిబుచ్చుకునే అవకాశాలు లేకుండా పోయాయని ఆరోపించారు. రాష్ట్ర ప్రజలతో పాటు ప్రపంచంలోని ప్రతి ఒక్కరూ చంద్రబాబుకు మద్దతుగా నిలుస్తున్నారని, ఆయన త్వరలోనే నిర్దోషిగా బయటకు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకటరావు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కుర్రా బ్రహ్మం, గ్రామ ప్రధాన కార్యదర్శి కట్టెపోగు శ్రీనివాసరావు, గంథ్రాల లక్ష్మణ్ రావు, గుండెపోగు మణిక్యరావు, సంఘస్తులు ప్రత్తిపాటి వసంత కుమారి, కట్టెపోగు భారతి, కట్టెపోగు రోజి కుమారి, చిలక సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# నారా లోకేష్ సహకారంతో ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ



మంగళగిరి మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో నడుస్తున్న స్త్రీశక్తి కార్యక్రమం నియోజకవర్గ మహిళలకు ఎంతగానో దోహదపడుతుందని రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి అన్నారు. మంగళగిరి పట్టణం, మంగళగిరి రూరల్ మండలాల్లో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు మంగళగిరి ఎమ్మెస్సెస్ భవన్ లో తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం సర్టిఫికెట్లు, కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. 26వ బ్యాచ్‌లో 60 రోజుల పాటు శిక్షణ పొందిన 40 మంది మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. మిషన్లు అందుకున్న లబ్ధిదారులు నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి మాట్లాడుతూ స్త్రీశక్తి సంక్షేమం పేరుతో నారా లోకేష్ అందిస్తున్న మిషన్లు ఆదాయమార్గంగాను, కుటుంబ అవసరాలను తీర్చేదిగాను ఉంటుందన్నారు. నియోజకవర్గంలో ప్రతి మహిళ అభివృద్ధికి కృషి చేస్తున్న నారా లోకేష్ ను వచ్చే ఎన్నికలలో మహిళలందరూ కలిసికట్టుగా గెలుపించుకోవాలని పిలుపునిచ్చారు. టీడీపీ మ్యానిఫెస్టోలోని మహాశక్తి పథకంతో మహిళలకు ఎంతగానో ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తూనే మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలెండర్లు, అమ్మకు వందనం కింద రూ.15వేలు, ఇంట్లోని మహిళలందరికి నెలకు రూ.1500 చొప్పున ఆర్థిక సహాయం అందుతుందన్నారు. నాలుగున్నరేళ్లలో వైసీపీ ప్రభుత్వం నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెంచి దోచుకుంటుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య, నియోజకవర్గ తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మంచికలపూడి వైష్టవి, తెలుగు మహిళ నాయకులు గడ్డం లక్ష్మిసామ్రాజ్యం, వాసా పద్మ, యలమంచిలి పద్మజా, సింహాద్రి బేబిరాణి, మోతుకురి సుజాత, దివి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు ఆరోగ్యంపై ఆందోళన వ్యక్తం చేసిన రాష్ట్ర తెలుగు యువత

వెల్దుర్తి, మేజర్‌న్యూస్: 14 ఏళ్ళు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని పరిపాలించిన 73 ఏళ్ల చంద్రబాబు ఆరోగ్యం తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.సిఎం జగన్ కనుసన్నల్లో పనిచేస్తున్న పోలీస్ యంత్రాంగంపై మాకు నమ్మకం లేదని,పోలీస్ యంత్రగాన్ని తన గుప్పెట్లో పెట్టుకొని చంద్రబాబుకు హాని తలపెడుతున్నారని అన్నారు. చంద్రబాబును పక్క రాష్ట్రాల్లో ఉన్న సెంట్రల్ జైలుకు తరలించాలని, సుప్రీంకోర్టును కోరుతున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్లో చంద్రబాబును ఇంకా ఉంచితే ఆయన ప్రాణానికి ప్రమాదం పొంచి ఉందన్నారు. అసలు ప్రభుత్వ సలహాదారు సజ్జలకు ఈ కేసు విషయంలో మాట్లాడటానికి ఆయనకు ఏమి సంబంధమని ఆయన మాటలను బట్టి చూస్తుంటే ఈసైకో ప్రభుత్వం బాబుకు హాని తలపెట్టడానికి ప్లాన్ చేస్తుందని అనుమానం వస్తుందన్నారు. రిమాండ్ రిపోర్టు సృష్టించి వ్యవస్థలను మేనేజ్ చేసి జైల్లో పెట్టించడమే కాకుండా ఆరోగ్యం క్షీణిస్తున్న డాక్టర్ల చేత ప్రకటన కూడా చేపించకుండా అడ్డుకుంటున్న ఈ ప్రభు త్వం చంద్రబాబుకు ఆరోగ్య సమస్యలు ఎదురైతే జగన్‌రెడ్డి నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ప్రజా క్షేత్రం నుంచి చంద్రబాబును దూరం చేసేందుకు జగన్‌రెడ్డి కుట్ర చేస్తున్నారన్నారు. ఆయనను తక్షణమే సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి తరలించి మెరుగైన వైద్యం అందించాలన్నారు. చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి 34 రోజులుగా జైలుకే



పరిమితం చేసిన జగన్ రెడ్డి అక్కడ కనీస సౌకర్యాలు కూడా కల్పించకుండా ఇబ్బందులుపాలు చేయడం దుర్మార్గపు చర్య అని అన్నారు. దీర్ఘకాలంగా ఆయన కున్న చర్మ సంబంధిత సమస్య కారణంగా వేడి నీళ్లు అందించమని కోరినా కానీ వైసీపీ ప్రభుత్వం పట్టించు కోవడం లేదన్నారు. పైపెచ్చు జైలులో విలసాలు కావాలా అంటూ చంద్రబాబుపై వైసీపీ నేతలు అవాకులు, చెవాకులు పేలుతున్నారన్నారు. స్కిన్ అలర్జీ కారణంగా చంద్రబాబు ఎక్కువసేపు వేడి వాతావరణాన్ని తట్టుకోలేరన్నారు. చంద్రబాబు నెల రోజుల్లో 5కేజీల బరువు తగ్గడం ఆందో ళన కలిగిస్తోందన్నారు. ఆయన ఆరోగ్యం క్షీణిస్తే మీరే బాధ్యత వహించాలన్నారు. తాడేపల్లి ప్యాలెస్ డైరెక్షన్‌లో ఇదంతా కావాలనే చేస్తున్నారని, జరుగుతున్న పరిణాలను బట్టి స్పష్టంగా తెలుస్తోంద న్నారు. సాధారణ జ్వరం వస్తేనే పది రకాల టెస్టులు చేస్తారు. మరి 73ఏళ్ల వయసున్న చంద్రబాబు వైద్య పరీక్షలు చేసే అంశంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా రని ఆగ్రహం వ్యక్తం చేశారు. పైగా ఆయనకు ఇచ్చిన మందులను ఆయన పర్సనల్ డాక్టర్లకు ఎందుకు చూపించలేదు. అవి రియాక్షన్ చూపితే ఏంటి పరిస్థితి? చంద్రబాబు ఆరోగ్యంపై పబ్లిక్ లో ఎమోషన్స్ రాకుండా జగన్ రెడ్డి కుట్రలు చేస్తున్నారని, తప్పుడు నివేదికలతో మాయ చేస్తున్నారన్నారు. ఆయన కోలుకునే వరకూ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో ఉంచాలన్నారు.

## నేటి నుండి 75త్యాళ్ళూరులో దసరా మహొత్సవాలు



పెద్దకూరపాడు మేజర్ న్యూస్: మండల పరిధిలోని 75తాళ్లూరు లో వేంచేసియున్న శ్రీ అన్నపూర్ణాంబికా సమేత కాశీవిశ్వేశ్వరస్వామి వారి దేవస్థానంలో 15వతేదీ ఆదివారం నుండి 23వతేదీ సోమవారం వరకు దసరా మహొత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు శ్రీ శివసాయి సేవాసమితి ట్రస్ట్ సభ్యులు తెలిపారు. రోజుకో అలంకారం చొప్పున ఆదివారం శ్రీబాలా త్రిపురసుందరి, సోమవారం శ్రీగాయత్రి, మంగళవారం శ్రీఅన్నపూర్ణ, బుధవారం శ్రీమహాలక్ష్మి, గురువారం శ్రీమహాచండి, శుక్రవారం శ్రీసంస్వతి, శనివారం శ్రీలలిత, ఆదివారం శ్రీదుర్గ, సోమవారం శ్రీమహిషసురమర్ధిని, శ్రీరాజ రాజేశ్వరిగా అమ్మదర్శనం ఉంటుందన్నారు. గురువారం ఉదయం చండీహెూమం, 23న సాయంత్రం స్వామి అమ్మవార్ల జలవిహారం, తెప్పోత్సవం, 24 సాయంత్రం గ్రామోత్సవం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ప్రతి రోజూ రాత్రి 7గంటలనుండి శ్రీలలిత సహస్రనామాలతో సామూహిక కుంకుమార్చన పూజలు జరుగుతాయని తెలిపారు. పరిశరప్రాంత భక్తులందరూ దసరా శరన్నవరాత్రి మహొత్సవాల్లో పాల్గొని అమ్మకృపకు పాత్రులు కావాలని కోరారు.

## క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు: ఎస్ఐ



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: ప్రస్తుతం జరుగుతున్న వరల్డ్ కప్ క్రికెట్ మ్యాచ్‌ల సందర్భంగా ఎవరైనా క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని మాచర్ల రూరల్ ఎస్ఐ కె. రాజశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ ఎవరైనా క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఇప్పటికే బెట్టింగ్‌లపై నిఘను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎవరైనా బెట్టింగ్ నిర్వహిస్తు టన్నట్లు తెలిసిన వారు పోలీస్‌శాఖకు సమాచారం ఇస్తే గొప్యంగా ఉంచుతామని అన్నారు.

బెట్టింగ్ లకు పాల్పడినట్లు నిరుపన అయితే క్రిమినల్ కేసు నమోదు చేస్తామని గతంలో క్రికెట్ బెట్టింగ్ ఆడిస్తూ పట్టుబడ్డ పాత నేరస్తుల పై కూడా నిఘా ఉంచినట్లు వారు తెలిపారు.

## నేటి నుంచి అన్నపూర్ణేశ్వరాలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలు



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్థానిక శ్రీ మాత అన్నపూర్ణేశ్వరలయంలో నేటి నుండి ఈనెల 24వ తేదీ వరకు దసరా నవరాత్రి ఉత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్ష ,కార్యదర్శులు పాలువాయి భాస్కరరావు, చిన్ని సత్యనారాయణ, కోశాధికారి వి.వి.నాగేశ్వరావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిరోజు శ్రీ మాత అన్నపూర్ణ అమ్మవారిని వివిధ రూపాలలో అలంకరించి భక్తులకు దర్శనం కల్పిస్తామని అన్నారు.15న శ్రీ బాల త్రిపుర సుందరి దేవి, 16న శ్రీ అన్నపూర్ణాదేవి, 17న శ్రీ మంగళ గౌరీదేవి, 18న శ్రీ సంతన లక్ష్మీదేవి, 19న శ్రీ లలితా పరమేశ్వరి దేవి 20న మహా సరస్వతి దేవి, 21న శ్రీ మహాలక్ష్మి దేవి, 22న శ్రీ మహా దుర్గా దేవి 23న శ్రీ మహీషా సుర మర్ధనీ దేవి,24న శ్రీ రాజరాజేశ్వరిదేవి,గా శ్రీ మాత అన్నపూర్ణేశ్వరి అమ్మవారిని అలంకరిస్తారని తెలిపారు. దేవాలయంలో ప్రతిరోజు ప్రత్యేక పూజలు, కుంకుమార్చన, హెూమాలు, ఆలయ అర్చకులు శ్రీ శ్రీరామ్ పండిట్, శ్రీనివాసమూర్తి నిర్వహిస్తారని తెలిపారు. తొమ్మిది రోజుల పాటు భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేస్తున్నట్లు వివరించారు.

ఈ సమావేశంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడు ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరం

### టిడిపి పార్టీ రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్

పెదకూరపాడు మేజర్‌న్యూస్: టిడిపి పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఆరోగ్యం పట్ల నిర్లక్ష్య వైఖరి వ్యవహరిస్తున్నారని, ఆయనకుతక్షణమే సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించి ఆధునాతన వైద్యం అందించాలని టిడిపి పార్టీ రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్ అన్నారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన ఆహారపు అలవాట్లు కలిగిన చంద్రబాబు నాయుడు ఆరోగ్యందెబ్బ కొట్టి ప్రజా క్షేత్రంలో రాని ఇవ్వకుండా ఉండేందుక జగన్మోహన్‌రెడ్డి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. 40ఏళ్లుగా రాజకీయ జీవితం 14ఏళ్ళు సీఎంగా పనిచేసిన వ్యక్తిని అన్యాయంగా అరెస్టు చేయటమే



కాకుండా సౌకర్యాలు కల్పించకుండా ఇబ్బందులుకి గురి చేస్తున్నారన్నారు. చంద్రబాబు నాయుడు నెల రోజులలో ఐదు కేజీలు బరువు తగ్గటం ఆందోళన కలిగిస్తుంది అన్నారు. స్కిన్ ఎలర్జీ కారణంగా చంద్రబాబు ఎక్కువ సేపు వేడివాతావరణం తట్టుకోలేరని, ఆ విషయాన్ని అధికారులు దృష్టికి మొదట్లో తీసుకువెళ్లిన నిర్లక్ష్యం చేశారన్నారు. రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని రాబోయే ఎన్నికలలో ప్రస్తుతం ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని మద్దిరాల గంగాధర్ అన్నారు.

## పకడ్బందీగా ఎస్ఐ అభ్యర్థుల పరీక్ష :ఎస్పీ

నరసరావుపేటప్రతినిధి, (మేజర్ న్యూస్): ఎస్సై అభ్యర్థుల మెయిన్స్ పరీక్ష సరళిని గుంటూరు రేంజ్ ఐజీ పాలరాజు, పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి పరిశీలించారు. శనివారం ఆర్ వి ఆర్ అండ్ జే సి కళాశాలలో జరుగుతున్న పరీక్షలు సరళని పరిశీలించారు. సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎస్సై అభ్యర్థుల మెయిన్స్ పరీక్షలను పారదర్శకంగా,ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను కల్పించామని ఎస్పీ రవిశంకర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా అదనపు ఎస్పీ(అడ్మిన్) సుప్రజ, సౌత్ డిఎస్పీ మహబూబ్ భాష



తదితర అధికారులు పాల్గొన్నారు.

## మంచినీటి చెరువును సందర్శించిన యస్.ఇ వరలక్ష్మి



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: సత్తెనపల్లి మంచినీటి చెరువును జలవనరులశాఖ ఎన్.యస్.పి పర్యవేక్షక ఇంజనీర్ (యస్.ఇ) వరలక్ష్మి సందర్శించారు. నాగార్జునసాగర్ నుంచి మంచినీరు విడుదల చేశారు. ఈ క్రమంలో పట్టణంలోని మున్సిపాలిటీ మంచినీళ్ల చెరువుకు నీరు నింపుతున్న చెరువు పనులను యస్.ఇ వరలక్ష్మి సందర్శించి పలు సూచనలు చేశారు. సత్తెనపల్లి ఎన్ యస్ పి ఇ.ఇ మురళిధర, సిబ్బంది ఈ కార్యక్రమంలో ఎస్. ఇతో పాటు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా టీమ్‌కి ప్రవల్లిక, వర్షిణి, ఎంపిక



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: ఈ నెల 10న సత్తెనపల్లి మండలం, గుడిపూడి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జరిగిన సబ్ -జూనియర్ షూటింగ్ బాల్ సెలెక్షన్స్‌లో పల్నాడు జిల్లా టీమ్ కి ఇదే పాఠశాల నుండి ప్రవల్లిక, వర్షిణి, ఎంపిక అయ్యారు. వీరు 18 వ తేదీ నుంచి చిత్తూరు జిల్లా పీలేరు లో జరిగే స్టేట్ టోర్నమెంట్‌లో పాల్గొంటారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి లత, సత్యవతి, మన్నాద్ బేగం, పిడి సునీత, శివ గోవర్ధన అభినందించారు.

## ఆశ్రమంలో నేటి నుండి దసరా ఉత్సవం

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ సనారీ వీరబ్రహ్మేంద్ర ఆశ్రమంలో ఆదివారం కలశస్తనతో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం అవుతాయని ఆశ్రమ ధర్మకర్త మఠాధిపతులు లలితాంబ మాతాజీ శనివారం తెలిపారు. మొదటి రోజు స్వర్ణ కవచాలంకృత దుర్గాదేవి గా అమ్మవారు దర్శనం ఇస్తారన్నారు. ప్రతిరోజూ కుమారి సుహాసిని పూజలు కుంకుమార్చన ప్రత్యేక పూజలు జరుగుతాయన్నారు. ఆశ్రమ నిర్మాణ వ్యవస్థాపక ధర్మకర్త మఠాధిపతులు పూజ్య గురువులు స్వప్రకాష్ గురూజీ జన్మదినం, దుర్గాష్టమి సందర్భంగా 22 ఆదివారం అన్నప్రసాద వితరణ జపరనున్నట్లు మాతాజీ తెలిపారు. ప్రతిరోజూ భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆమె కోరారు. దసరా ఉత్సవముల సందర్భంగా విజయవాడ నుండి ప్రత్యేకంగా ఆరు అడుగుల అమ్మవారి విగ్రహాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు.

## తండ్రిని చంపిన తనయుడు అరెస్ట్

బొల్లాపల్లి, మేజర్‌న్యూస్: బొల్లాపల్లి మండలం సీతారామపురం తండా కు చెందిన వడితే సత్తా నాయక్ చెడు వ్యసనాలకు బానిసై జులై గా తిరుగుతూ డబ్బులను విచ్చలవిడిగా ఖర్చు చేస్తున్నాడని తండ్రి వడితే హరిసింగ్ నాయక్ కొడుకును తండ్రి మందలించడంతో ఈనెల 11 వ తారీకు ఉదయం 5 గంటల 40 నిమిషాలకు తండ్రిపై తిరగబడ్డ కొడుకు రోకలి బండతో తండ్రి హరి సింగ్‌నాయక్ తలపై బలంగా కొట్టగా తండ్రి హరి సింగ్‌నాయక్ తలకు పెద్ద గాయమై మరణించిన సంగతి తెలిసిందే. ఆరోజు నుండి సత్తా నాయక్ పరారీలో ఉండగా శనివారం ఉదయం వెల్లటూరు శివారు డంపింగ్ యార్డ్ దగ్గర మధ్యవర్తుల సమక్షంలో సత్తా నాయకును రూరల్ సిఐ సుధాకర్‌రావు, బొల్లాపల్లి ఎస్ఐ రవికృష్ణ, అరెస్టు చేశారు.



# కరెంటు కోతలతో ప్రజలు ఇక్కట్లు: జీ.వి



వినుకొండ, మేజర్‌న్యూస్: అప్రకటిత కరెంటు కోతలు, అడ్డగోలు బిల్లుల మోత లతో జగన్ రికార్డులు సృష్టిస్తున్నారని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు విమర్శిం చారు. పట్టణంలోని 1వ వార్డ్ కళ్యాణపురి కాలనీ, సీతయ్య నగర్ లో కరెంటు కోతలకు వ్యతిరేకంగా వార్డు ప్రజలు కొవ్వొత్తులతో నిరసన తెలియజేశారు. నిరసన కార్యక్రమాలు పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజ నేయులు పాల్గొన్నారు. ఆయన మాట్లా డుతూ అప్రకటిత కరెంటు కోతలతో 1వ వార్డులోని ప్రజలు ఇబ్బందులు పడుతు న్నారు. ప్రజలు ఉక్క పోతలో జీవిస్తున్నా రని అన్నారు. కరెంటు కోతలతో ప్రజలు అంధకారంలో నివసిస్తూ దోమల స్వైర విహారంతో జ్వరాల బారిన పడి రోగాలకు గురై ప్రజలు అనారోగ్య పాలవుతున్నారని అన్నారు. లోడ్ రిలీఫ్ పేరుతో ఇష్టాను సారంగా విద్యుత్ కోతలు విధిస్తున్నారని, రాష్ట్రంలో కరెంటు కోతలు లేని గ్రామం గానీ, నగరం గానీ లేదని స్పష్టం చేశారు. నెల రోజులు ఒక్కసారి మీటర్ల నుండి రీడింగ్ తీసి బిల్లులు తీయాల్సి ఉండగా 40 రోజులు దాటాక బిల్లులు తీయడంతో యూనిట్ చార్జీల స్లాబ్ బెంచి అధిక పిల్లలతో వినియోగదారులను దోచుకుం టున్నారని ఆరోపించారు. ఇలా వినియోగ దారులను మోసం చేసి జగన్ రెడ్డి దగా చేస్తుందని, స్విచ్ వేయకుండానే జగన్ రెడ్డి ప్రజలకు కరెంట్ షాక్ కొట్టిస్తున్నా రని అన్నారు. జగన్ నాలుగేళ్ల పాలనలో 8 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై 57 వేల కోట్లకు పైగా భారం మోపారని ఆరోపించారు. వినుకొండ పట్టణంలో కరెంటు కోతలు విధిస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు.

**బాబు కోసం మేము సైతం..**

మాజీ సీఎం చంద్రబాబు అక్రమ అ రెస్టును నిరసిస్తూ ప్రజల మద్దతు కూడగట్టే కార్యక్రమంలో భాగంగా పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు వినుకొండ పట్టణంలోని ఒకటో వార్డు కళ్యాణపురి కాలనీ, సీతయ్య నగర్ లో శనివారం రాత్రి కరపత్రాలను పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా భారీగా ఆ ప్రాంత మహిళలు పాల్గొని మద్దతు ప్రకటించారు. చం ద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ నినాదాలు చేశారు. సైకో ప్రభుత్వం పోవాలని, బాబు సురక్షితంగా బయటకు రావాలని ఆకాంక్షించారు. జీవి ఆంజనేయులు మాట్లాడుతూ చంద్ర బాబుపై అక్రమ కేసులు అరెస్టులపై ప్రభుత్వ తీరును ఎండగట్టారు. వైకాపా ప్రభుత్వ రాజకీయ కక్ష, రాక్షస పాలన పై ప్రజల్లో తిరుగు బాటు మొదలైందని, రానున్న ఎన్నికల్లో సైకో జగన్ రెడ్డి పాలనకు చరమగీతం పాడతారని అన్నారు. చంద్రబాబు నాయుడు విడుదల అయ్యేవరకు అక్రమ అరెస్టులపై నిలదీస్తూ పోరాటం సాగిస్తామని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే వైసిపి అరాచకాలపై నిగ్గు తెలుస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఆయుభ్ ఖాన్,టిడిపి రాష్ట్ర కార్యదర్శి షమీంఖాన్,పి.వి.సురేష్ బాబు,సౌదాఘర్ జానీ భాష,వల్లూరు మురళి,ఖాసీం, పార్టీ ప్రెసిడెంట్ వార్డు మౌలాలి,షరీఫ్,తెలుగు యువత జానీ,ఆదిరాములు, దూల నాగార్జున, జిమ్ జానీ,చిన్నా ఏకో నారాయణ,కాజా టీ ఎన్ ఎస్ ఎఫ్ , టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## డివిజనల్ ఎస్సి, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా సురేష్



మాచర్ల, మేజర్‌న్యూస్: గురజాల డివిజనల్ ఎస్సి,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, మాచర్లకి చెందిన రాయనూతల సురేష్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆర్డీవో కె. అద్దయ్య నుంచి ఉత్తర్వులు అందు కున్నారు. సురేష్ రెండున్నర దశాబ్దాలుగా ఎస్సి, ఎస్టీల హక్కుల కోసం జరిగిన పలు ఉద్యమాల్లో, స్వచ్ఛంధ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. పల్నాడులో దళిత,గిరిజనుల సంక్షేమం కోసం తనవంతు కృషి చేస్తాన ని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్, ఆర్డీవో అద్దయ్య, ఏఎస్ డబ్ల్యూవో సుజాత కుమారిలకు కృతజ్ఞతలు తెలిపారు. సురేష్ నియామకం పట్ల ఎస్సి,ఎస్టీ జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యులు పెద్దింటి పొలేసు,ఎమ్ఈఎఫ్ జిల్లా నాయకులు కొమ్ము కిషోర్, ఎమ్మార్పీఎస్ నాయకులు అందుగుల ప్రసాద్ మాదిగ అభినందించారు.

## జ్ఞానేశ్వర ఫౌండేషన్ రూ. లక్ష విరాళం



నాదెండ్ల ,మేజర్‌న్యూస్: పట్టణములోని గడియార స్థంభం సెంటర్లోని జై భవాని బృందం ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీ దేవి శరన్నవరాత్రుల పూజ కార్యక్రమాలకు శనివారం జ్ఞానేశ్వర ఫౌండేషన్ లక్ష రూపాయల విరాళం అంద జేసి ంది. ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్ సైదా జై భవాని కమిటీ సభ్యులకు ఈ విరాళం అందజేశారు. ఈ సందర్భంగా జాన్ సైదా మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఇతోధికంగా ఆర్థిక సాయం చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు ఎంవి రత్నారెడ్డి, చెంచు, జై భవాని కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పూదోట సునీల్ వినూత్న నిరసన




నాదెండ్ల, మేజర్‌న్యూస్: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు జైలు నుండి త్వరగా విడుదల కావాలంటూ టీడీపీ రాష్ట్ర విబిన్న ప్రతిభావంతుల అధ్యక్షుడు పూదోట సునీల్ శనివారం వినూత్న రీతిలో నిరసన తెలిపారు. మండలంలోని కనపర్రు బాలయేసు చర్చిలో మోకాళ్లపై నడిచి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. చిలకలూరిపేట – నరస రావుపేట రోడ్డు మీద నుంచి బాలయేసు చర్చిలోకి మోకాళ్లపై నడిచుకుంటు వెళ్లారు. అనంతరం చర్చిలో చాలా సేపు ఉండి సీబీఎన్ త్వరగా విడుదల కావాలని మేరీమాతను వేడుకున్నారు. ఈ నిరసలో కొందరు మిత్రు లు పూదోట సునీల్ కు జత కలిశారు.

## అనిగ్రేస్ వృద్ధశ్రమంలో అన్నదానం



గురజాల, మేజర్‌న్యూస్ : పోట్ల శ్రీను 18వ వర్ధంతి సంద ర్భంగా వారి సతీమణి ధనలక్ష్మి, వారి కుమార్తెలు అనిగ్రేస్ వృద్ధశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్ర మం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారి కుమార్తె శ్రీదేవి, నెల్లూరి శ్రీకాంత్ ,నెల్లూరు జగదీష్, నందన మూ డి గణేష్ , జానకి రామ్ గూడూరి, ఆశ్రమ నిర్వాహకులు చింతకాయల యేసయ్య పాల్గొన్నారు.

## మాచర్ల నుంచి హైదరాబాద్ కు ప్రత్యేక బస్సు సర్వీసులు

మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: తెలుగు రాష్ట్రాలలో అతి పెద్ద పండుగలలో ఒకటైనా దసరా పండుగను పురస్కరించుకొని హైదరాబాద్ కు మాచర్ల డిపో నుండి ఈనెల 20, 21, 22, 23 తారీకులలో 12 ప్రత్యేక బస్సు సర్వీసులను సాధారణ చార్జీలతో ఏర్పాటు చేయనున్నట్లు డిపో మేనేజర్ ఆర్ పిచ్చయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజూ 16 సూపర్ లగ్జరీ సర్వీస్ లకు అదనంగా పండుగ సంద ర్భంగా ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకొని 12 అదనపు బస్సు సర్వీసులను ఏర్పాటు చేశామని అన్నారు. ఇంకా అవ సరం ఏర్పడితే రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులను సాధా రణ ఛార్జీలతో ఏర్పాటు చేస్తామని తెలియ జేశారు. పండుగ తరువాత కూడా ప్రయాణీకుల రద్దీ దృష్ట్యా మాచర్ల నుండి అదనపు బస్సులు సాధారణ ఛార్జీలతో ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఒకేసారి వచ్చేందుకు పోయేం దుకు బస్సు టికెట్లను రిజర్వేషన్ చేయించుకున్న వారికి10 శాతం రాయితీని కల్పిస్తున్నట్లు వివరించారు. మాచర్ల పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోని ఏపీఎస్ ఆర్టీసీకీ సహకరించాలని కోరారు.

## ఘనంగా సురేష్‌బాబు పుట్టినరోజు వేడుకలు



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: స్థానిక పాత్రికేయుడు ఎం సురేష్ బాబు పుట్టిన రోజుని పురస్కరించుకొని పురపాలక సం ఘ కార్యాలయం పక్కన గల ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ పల్నాడు జిల్లా కార్యా లయంలో శనివారం పాత్రికేయుడు ఎం సురేష్ బాబు పుట్టినరోజు వేడుకలు జరి గాయి. సురేష్ బాబును ఏపీ ఎంఎఫ్ సభ్యులు పూలమాలతో శాలువాలతో ఘన ంగా సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి సురేష్ బాబుకు జన్మదిన శుభాకాం క్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాత్రికేయులు పాల్గొ న్నారు.

## మోకాళ్ల పై నిరసన



వినుకొండ, మేజర్‌న్యూస్: జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ని అక్రమ అరెస్టును ఖండిస్తూ పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు ఆదేశాల మేరకు శివయ్య స్తూపం సెంటర్ దగ్గర ఎంపిడిఓ కార్యాలయం వద్ద ఉన్న మహాత్మ గాంధీజీ విగ్రహం ఎదుట మోకాళ్ళ పై నించొని చేతులుకి సంకెళ్లు వేసుకొని నిరసన తెలియపరిచిన వినుకొండ నియోజకవర్గం టిఎన్ఎస్ఎఫ్ నాయకులు. కార్యక్రమంలో పాల్గొన్నారు పల్నాడు జిల్లా టిఎ న్ ఎస్ ఎఫ్ అధ్యక్షుడు కూరపాటి హనుమంతరావు, నియో జవర్గ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు నర్రా కిషోర్, పార్లమెంట్ అధికార ప్రతినిధి వీరగంధం ప్రశాంత్, పార్లమెంట్ టిఎన్ ఎస్ఎఫ్ ఉపాధ్యక్షుడు కరీం, టౌన్ టిఎన్ఎ స్ఎఫ్ అధ్యక్షుడు SK కాజా, నియోజవర్గ టిఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షుడు ఫణి దీపు వెంకట సాయి, నియోజవర్గ కార్యదర్శి కాకాని బ్రహ్మానాయుడు, అది అధికార ప్రతినిధి వక్కలగడ్డ నాగార్జున, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు గొంది చందు, చిన్న, అశోక్ ,జగదీష్, సౌరిబాబు రాంబాబు నాయకులు పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబానికి మట్టి ఖర్చులు అందజేత



మాచర్ల, మేజర్ న్యూస్:పట్టణంలోని 11వ వార్డుకు చెందిన రాయపాటి మరియమ్మ శనివారం మృతి చెందారు. మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన్న ఏసోబు ఆమె పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు వారి కుటుంబాన్ని పరామర్శి ంచి అనంతరం మట్టి ఖర్చుల నిమిత్తము 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో కౌన్సిలర్స్ మంద సంతోష్ రావు ,వేల్పుల గురవ య్య, గెల్లపోగు జగన్మోహన్‌రావు తదిత రులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రజలను దగా చేసిన జగన్మోహన్ రెడ్డి: గాదె



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: అన్ని వర్గాల ప్రజలను దగా చేసిన జగన్మోహన్ రెడ్డి గాదే వెంకటేశ్వరరావు అన్ని వర్గాల ప్రజలను దగా చేసిన వైసీపీ ప్రభుత్వం ద్రోహం రాష్ట్ర చరిత్ర లోని ఎవరూ చేయలేదని ఉమ్మడి జిల్లా జనసేన అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని బలుసువాడ గ్రామంలో శనివారం జనసేన మేనిఫెస్టోను గ్రామంలో తిరిగి ముఖ్యనేతలతో సమావేశం నిర్వహించారు ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ రెడ్డిని తమ కుటుంబ సభ్యుల సభ్యునిగా అన్ని వర్గాల ప్రజలను గత ఎన్నికల్లో వైసీపీకి అండగా నిలిచాయి అన్నారు ఎప్పుడైతే ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు అప్పటినుంచి అన్ని వర్గాల ప్రజలకు కష్టాలు ప్రారంభమ య్యాయని ఆవేదన వ్యక్తం చేశారు రికార్డు స్థాయిలో మెజార్టీ ఇచ్చిన కృతజ్ఞత కూడా లేకుండా ముఖ్యంగా దళితుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన సుమారు 27 పథకాలు తీసేశా డని దళితులను చంపి డోర్ డెలివరీ చేయటం శిరోమండన చేయడం ప్రశించిన దళితులపై పిచ్చివాడి ముద్ర వేసి నరక యాతనకు గురి చేయటం వంటి ఎన్నో దారుణాలకు వైసీపీ ప్రభుత్వం పాల్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు బీసీలు ము స్లిం మైనార్టీలను కూడా దగా చేశారని దుయ్యబడ్డారు ఈ కార్యక్రమంలో మళ్లీ చలపతిరావు శౌరిలు శివ కోటేశ్వరరావు హనుమంతరావు గంగారావు శీపతి శీనువాసరావు ఎర్రం శెట్టి రామకృష్ణ వాకా అఖిల్ మట్ట వీరభద్రరావు రమాదేవి శాఖమూరి శ్రీనివాసరావు బిల్లూరి సురేష్ పాల్గొన్నారు.

# కోడికత్తి కేసులో జగన్ జైలుకు పోవడం ఖాయం: ప్రత్తిపాటి

## చిలకలూరిపేటలో 'బాబుతో నేను' కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్తిపాటి



చిలకలూరిపేట, మేజర్ న్యూస్ : కోడికత్తి కేసులో అసలు ఎన్ఐఏ సరిగా దర్యాప్తు చేసి ఉంటే సీఎం జగన్ ఈపాటికే జైలు పోవడం ఖాయమై ఉండేదని మాజీమంత్రి, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని ఆరో వార్డులో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటి మాట్లాడుతూ నాడు విశాఖ విమానాశ్రయంలో జరిగిన ఈ ఘటనను అడ్డుపెట్టుకుని సానుభూతి డ్రామాలు ఆడి అడ్డదారుల్లో అధికారం లోకి వచ్చారని మండిపడ్డారు. తమ అధికారం కోసం ఒక ఎస్సీ యువకుడిని బలిపశువును చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పైగా ఆ మకిలిన తెలుగుదేశానికి అంటించే ప్రయత్నం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కులం ముద్ర వేయాలని కుట్రలు పన్నారు. సుదీర్ఘ విచారణ తర్వాత అన్నీ నిగ్గు తేల్చిన ఎన్ఐఏ.. జరిగిన దాడిలో కుట్రలేదు, జగన్‌ను ముఖ్యమంత్రిని చేయడం కోసం, సానుభూతి కోసమే శ్రీను కోడికత్తి దాడి చేశాడని పేర్కొంది. అలాంటి కేసులో ఇంకా లోతైన విచారణ కావాలంటూ కోర్టుల తలుపు తడుతున్న జగన్ కావాలనే న్యాయస్థానాల సమయాన్ని వృథా చేస్తున్నారని ఆరోపించారు. దీని వెనకాల జగన్ పెద్ద క్రిమినల్ బుర్ర ఉందన్నారు. ఎలాగోలా విషయాన్ని వచ్చే ఎన్నికల వరకు లాగుతూ మళ్లీ ఎన్నికల్లో లబ్ధి పొందాలనే దుర్బుద్ధి తప్ప వేరే ఏం కనిపించడం లేదని వ్యాఖ్యానించారు. శనివారం రాత్రి చిలకలూరిపేట 6వ వార్డులో తెదేపా నాయకులతో కలిసి ప్రత్తిపాటి పుల్లారావు 'బాబుతో నేను' కార్యక్రమం నిర్వహించారు. చంద్రబాబు అక్రమ అరెస్టు గురించి స్థానికులకు కరపత్రాలు అందజేసి వివరించారు. అనంతరం నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో స్థానికులను ఉద్దేశించి ప్రత్తిపాటి మాట్లాడారు. ఈ ముఖ్యమంత్రికి కనీసం మానవత్వం ఉంటే ఒక్కసారి కోర్టుకు హాజరై వాంగ్మూలం ఇచ్చినా నిందితుడు శ్రీనుకు బెయిల్ వచ్చేది. కానీ తన వేషాలన్నీ ఎక్కడ బయట పడిపోతాయో అని కనీసం కోర్టు మెట్లెక్కే సాహసం చేయడం లేదన్నారు. ఆ అభాగ్య ఎస్సీ యువకుడికి బెయిల్ కూడా రానివ్వడం లేదు. నిజానికి దర్యాప్తు జరగాల్సింది శ్రీను మీద కాదు... ఎన్ఐఏ, సీబీఐ ఈ విషయంలో ముఖ్యమంత్రి జగన్ మీద కేసులు కట్టి దర్యాప్తు చేసి నిజాలు నిగ్గు తేల్చాలని తెదేపా తరఫున డిమాండ్ చేస్తున్నట్లు ప్రత్తిపాటి తెలిపారు. సీఎంగా రాష్ట్రానికి ఎనలేని సేవలందించిన చంద్రబాబును అక్రమంగా జైలులో పెట్టడమేకాక ఆయనకు సరైన వసతులు కల్పించట్లేదని ధ్వజమెత్తారు. చంద్రబాబు ఆరోగ్యంపై వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని, ఆయన ఆరోగ్య భద్రతపై తమకు అనుమానాలు ఉన్నాయన్నారు. రానున్న ఎన్నికల్లో జగన్‌ను ఇంటికి సాగనంపేందుకు ప్రతిఒక్కరూ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ బాబుతో నేను కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ తేళ్ళ సుబ్బారావు, రాష్ట్ర నాయకులు షేక్ కరిముల్లా, పట్టణ ప్రధాన కార్యదర్శి పఠాన్ సమద్ ఖాన్, వార్డు అధ్యక్షులు ఆరే మల్లిఖర్జున్ రావు, వార్డు ఇంచార్జ్ ఏలూరి తిరుపతయ్య, వార్డు ప్రధాకార్యదర్శి నాంపల్లి రమేష్ పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యం : లేళ్ళ అప్పిరెడ్డి

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ప్రజారోగ్యమే లక్ష్యంగా విప్లవాత్మకమైన సంస్కరణలకు శ్రీకారం చుట్టి ప్రభుత్వాసుపత్రులను కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్‌కు దక్కుతుందని ప్రభుత్వ విప్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి వ్యాఖ్యానించారు. జీరో వేకెన్సీ విధానంతో ప్రభుత్వాసుపత్రులను బలోపేతం చేయడమే కాక గ్రామస్థాయికి అధునాతన వైద్యాన్ని సీఎం జగన్ అందుబాటులోకి తెచ్చారని కొనియాడారు. గుంటూరు ప్రభుత్వ సర్వజనాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్, గుంటూరు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీటీకే రెడ్డి శనివారం బృందావనగార్డెన్స్‌లోని క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రభుత్వ విప్‌గా నియమితులైన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఆలోచనా విధానాలకు అనుగుణంగా ప్రభుత్వాసుపత్రిలో పలు మార్పులకు శ్రీకారం చుడుతున్న సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌ను విప్ అప్పిరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. అలాగే గతమెంతో ఘనకీర్తి గల ప్రభుత్వ వైద్య కళాశాలకు



మళ్ళీ మహర్దశ పట్టించేలా కృషి చేయాలని నూతన ప్రిన్సిపాల్‌గా నియమితులైన డాక్టర్ టీటీకే రెడ్డిని కోరారు. ఈ సందర్భంగా ఆసుపత్రి గురించి డాక్టర్ కిరణ్, కళాశాల గురించి డాక్టర్ టీటీకే రెడ్డి అనేక అంశాలను ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి దృష్టికి తీసుకువెళ్ళారు. ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైయస్ జగన్ రాష్ట్రంలో వైద్య, ఆరోగ్య రంగానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు వెల్లడించారు. అందరూ ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆర్థికంగా బలోపేతమై, అసమానతలు తొలగి అంతరాలు లేని అందమైన సమాజం ఆవిష్కృతమౌతుందన్నది ముఖ్యమంత్రి భావనగా ఆయన తెలిపారు. అందుకే దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకానికి మరిన్ని మెరుగులు అద్ది నేడు అన్ని ప్రభుత్వాసుపత్రులలో కార్పొరేట్ వైద్యాన్ని ప్రతి ఒక్కరికీ కాణీ ఖర్చు లేకుండా అందు బాటులోకి తెచ్చినట్లు చెప్పారు. అంతేకాక తాజాగా జగనన్న ఆరోగ్య సురక్ష పేరిట వైద్యాన్ని ప్రజల ఇంటి ముంగిటకే చేర్చినట్లు వివరించారు. జగనన్న అడుగుజాడల్లో నడుస్తున్న తమకు గుంటూరుకే తలమానికమైన ప్రభుత్వాసుపత్రి, వైద్య కళాశాల రెండు కళ్ళు వంటివని తెలిపారు. వాటి అవసరాలు తీర్చడంలో తామెప్పుడూ ముందుంటామని చెప్పారు. ఈ నేపథ్యంలో తమ దృష్టికి తెచ్చిన వాటిని ప్రభుత్వ పెద్దలతో చర్చించి పరిష్కరించేందుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకుని ప్రభుత్వాసుపత్రి, వైద్య కళాశాలకు పూర్వ వైభవం తెచ్చేలా కృషి చేయాలని ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి కోరారు.

# "చంద్రన్న ఆరోగ్య సంజీవని" పేరిట ఆర్థిక సాయం అందజేసిన మన్నవ



గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని 18వ డివిజన్ పార్టీ సీనియర్ కార్యకర్త వెంకటేశ్వర్లు ఇటీవల గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. ఆపరేషన్ చేయించు కున్నప్పటికి ఖరీదైన మందులు కొనుగోలు చేయలేని స్థితిలో ఉన్నారని విషయం తెలుసుకున్న టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ పార్టీ కార్యకర్త వెంకటేశ్వర్లుకు "చంద్రన్న ఆరోగ్య సంజీవని" పేరిట ఆర్థిక సాయం అందజేశారు. మన్నవ మోహన కృష్ణ గతంలో కూడా అనేక సార్లు పేద ప్రజలకి వైద్య కోసం అనేక మందికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మన్నవ మోహనకృష్ణ మాట్లాడుతూ ప్రతిఒక్కరికీ మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా ఫ్యామిలీ డాక్టర్, ఆరోగ్య సురక్ష వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా చెబుతున్నా... కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు ఏ మాత్రం మారడం లేదు. సకాలంలో వైద్యంతో పాటు అత్యవసరమైన మందులు అందక ఎంతోమంది మృత్యువాతపడటం బాధాకరం. ప్రభుత్వ ఆస్పత్రుల్లో మందులుంటే... సిబ్బంది ఉండరు.. సిబ్బంది ఉంటే సీనియర్ వైద్యులు అందుబాటులో ఉండటం లేదు. దీంతో పేద, మధ్య తరగతి ప్రజలు నాణ్యమైన వైద్యం అందక తల్లడిల్లుతున్నారు. పేదలకు మెరుగైన వైద్యం అందని ద్రాక్షగానే మిగిలిపోతున్న తరుణంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో అనారోగ్యానికి గురైన పేద, పార్టీ కార్యకర్తలకు తాను అండగా ఉంటానని మన్నవ మోహనకృష్ణ అన్నారు.

# విజ్ఞాన్స్‌లో న్యూ క్రిమినల్ లా బిల్స్‌పై ఘనంగా వర్క్‌షాప్



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని విజ్ఞాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ లా డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో " అస్సెసింగ్ ద న్యూ క్రిమినల్ లా బిల్స్: ఏ క్రిటికల్ అప్రోచ్ టు క్రిమినల్ లా రిఫార్మ్" అనే అంశంపై జాతీయ స్థాయి వర్క్‌షాప్‌ను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఢిల్లీలోని నేషనల్ లా యూనివర్సిటీ ప్రొఫెసర్ అనూప్ సురేంద్రనాథ్ విద్యార్థులకు భారతీయ న్యాయ సంహిత, 2023 (కొత్త శిక్షా బిల్లు), భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, 2023 (న్యూ ప్రొసీజర్ బిల్లు) మరియు భారతీయ సాక్ష్యా బిల్లు, 2023 (న్యూ ఎవిడెన్స్ బిల్లు) ప్రాముఖ్యత గురించి వివరించారు. ప్రభుత్వం ఈ బిల్లులను విప్లవాత్మకమైనదిగా ప్రోత్సహిస్తున్నప్పటికీ, నిశితంగా పరిశీలిస్తే చాలా తక్కువ మార్పులు మరియు విస్తరణలు మాత్రమే వెల్లడవుతాయని పేర్కొన్నారు. క్రిమినల్ చట్టాలను సంస్కరించడానికి అనేక ఇతర రంగాలను కూడా చేర్చాలని కోరారు. సమాజాన్ని రూపుమాపడంలో చట్టం కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, అది అన్ని సామాజిక సమస్యలను పరిష్కరించదని గుర్తించడం చాలా అవసరమని ఆయన నొక్కి చెప్పారు. పేదరికం, విద్య మరియు సామాజిక అసమానత వంటి సమస్యలను పరిష్కరించడం, నేరాలకు మూల కారణాలపై లోతైన అవగాహన అవసరమన్నారు. సామాజిక సవాళ్ల న్యాయ వ్యవస్థకు మించిన బహుముఖ విధానాన్ని డిమాండ్ చేస్తాయన్నారు. న్యాయమైన సమాజం కోసం చట్టం ఖచ్చితంగా ఫ్రేమ్‌వర్క్‌ను సెట్ చేయగలిగినప్పటికీ, అందరికీ సురక్షితమైన మరియు మరింత సమానమైన ప్రపంచాన్ని సృష్టించడానికి ఆలోచనాత్మక విధానాలు, విద్య మరియు సామాజిక పరివర్తన యొక్క విస్తృత స్పెక్ట్రమ్ అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, లా డిపార్ట్‌మెంట్ డైరెక్టర్, అధ్యాపక సిబ్బంది, న్యాయవాదులు, న్యాయ నిపుణులు, విద్యావేత్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేటి నుంచి దసరా శరన్నవరాత్రులు



లాలుపురం (గుంటూరు రూరల్) మేజర్ న్యూస్: గుంటూరు మండలంలోని పలు ఆలయాలు దసరా శరన్నవరాత్రులకు ముస్తాబైనాయి. లాలుపురం శివాలయం, శ్రీ శాంకరిమాత ఆలయం, తిరుపతమ్మ తల్లి ఆలయం, ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రతిరోజు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. కుంకుమార్చన, లలితా సహస్రనామ పారాయణ తదితర కార్యక్రమాలు కొనసాగనించనున్నారు. ఈ సందర్భంగా ఆలయాలను రంగు రంగు విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. శ్రీ శాంకరి మాత ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక అలంకారాలు పూజలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు వెల్లడించారు. ప్రతిరోజు దంపతులచే సామూహిక పూజలు జరుగుతున్నట్లు పేర్కొన్నారు.

# చంద్రబాబు అరెస్టుపై కరపత్రాలు పంపిణీ



గుంటూరు, మేజర్ న్యూస్ : నారా చంద్రబాబు నాయుడు గఅక్రమ అరెస్టు గురించి ప్రజలకు వివరిస్తూ శనివారం కరపత్రాల పంపిణీ, బాబు షూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, ఎన్టీఆర్ ట్రస్ట్ డైరెక్టర్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నాయకులు మన్నవ మోహనకృష్ణ పలువు తెదేపా నాయకులు..

## ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయుష్మాన్ భవ వైద్య సేవలు



పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్ : పొన్నూరు పట్టణ నిడుబ్రోలు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రము లో శనివారం ఆరోగ్య మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయుష్మాన్ భవః వైద్య సేవలు అందించారు .పొన్నూరు శాసన సభ్యులు కిలారి వెంకట రోశయ్య సూచనల మేరకు... గర్భిణీ,ప్రసవ మహిళలకు ప్రత్యేక వైద్య సేవలతో పాటు స్పెషలిస్ట్ డాక్టర్లచే 200 మందికి పైగా వైద్య సేవలు, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ సి అభివృద్ధి కమిటీ మెంబర్ కొల్లేరు శ్రీనివాసరావు , సిఎంసి సూపర్ ఇంటెండెంట్ డాక్టర్ రేష్మ ,హాస్పిటల్ డాక్టర్ల సిబ్బంది, ప్రత్యేక స్పెషల్ డాక్టర్లు తదితర విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## షైన్ శరణాలయంలో రోటరీ క్లబ్ 5వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మంగళగిరి మేజర్ న్యూస్: అంతర్జాతీయ సేవా సంస్థ రోటరీ ఇంటర్నేషనల్




వారి సేవలు మంగళగిరి ప్రాంత ప్రజలకు అందించడం కోసం 2019 అక్టోబర్ 14వ తేదీన మంగళగిరికి చెందిన సేవా దృక్పథం కలిగిన ఔత్సాహికులచే రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి ప్రారంభించబడినది. గత నాలుగు సంవత్సరాలలో రోటరీ 7 ప్రాధాన్యాతాంశాలననుసరిస్తూ మంగళగిరి మరియు పరిసర ప్రాంత ప్రజలకు విస్తృత సేవలను అందిస్తున్న రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి వారు. శనివారం ఉదయం చినకాకాని లోని షైన్ ఆనంద శరణాలయంలోని అనాథ బాల బాలికలతో కలిసి తమ 5వ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి రోటరీ ఇంటర్నేషనల్ జిల్లా 3150 పూర్వ గవర్నర్ పిడిజి అన్నే రత్న ప్రభాకర్ ముఖ్యఅతిథిగా విచ్చేసారు. ఈ వేడుకల లో భాగంగా షైన్ ఆనంద శరణాలయంలోని బాలబాలికులకు నోట్ బుక్స్, రెడ్ క్రాస్ హైజీన్ కిట్స్, చాక్లెట్స్, బిస్కెట్స్ మరియు పాకెట్ మనీ అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు అందె రేవంత్, కార్య దర్శి గాజుల శ్రీనివాసరావు కోశాధికారి నూతలపాటి వెంకటేశ్వరరావు చార్టర్ ప్రెసిడెంట్ ఇసునూరు అనిల్ చక్రవర్తి, పూర్వాధ్యక్షులు డాక్టర్ మాజేటి వంశీకృష్ణ, డైరెక్టర్లు అందె మురళి మోహన్ రావు, పారేపల్లి నిరంజన్ గుప్తా, జొన్నాదుల బిక్షారావు, తుళ్ళిమిల్లి రామకృష్ణ, బట్టు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి సన్నిధిలో డొక్కా



తుళ్లూరు మేజర్ న్యూస్ : రాజధాని అమరావతిలో వెంకటపాలెంలో కొలువై ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో మాజీ మంత్రి ఎమ్మెల్సీ గుంటూరు పార్లమెంటరీ వైసిపి అధ్యక్షులు డొక్కా మాణిక్యా ప్రసాద్ ప్రత్యేక పూజలు నిర్వహించారు ప్రతి శనివారం అయినా శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తున్న విషయం తెలిసిందే ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి చాలా మహిమాన్వితుడని అందరూ ఆయన సేవలో తరించాలని విజ్ఞప్తి చేశారు ఆలయంలో నిర్వహించి అన్నప్రసాదానికి భక్తులు సహాయ సహకారాలు అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు డొక్కా మాణిక్య వరప్రసాద్ అభిమానులు పాల్గొన్నారు

# తమలపాకు తోటల సాగు రైతులకు ప్రభుత్వం రాయితీ ఇవ్వాలి

### వ్యవసాయ సలహా మండలి సమావేశంలో ప్రభుత్వానికి వినతి



పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్ : పొన్నూరు మండలంలో మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం ములుకుదురు గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీమతి వి రామకోటేశ్వరి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ లంకపోతుల పిచ్చి రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు బొద్దులూరి రంగారావు, స్థానిక సర్పంచ్ ఎంపీటీసీ,రైతు భరోసా కేంద్రం సిబ్బంది రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు తమలపాకు సాగుకు అయ్యే ఖర్చులో ప్రభుత్వం కొంత రాయితీ కల్పిస్తే బాగుంటుందని కోరారు. రైతులందరూ చిన్న సన్నకారు రైతుల అవడం తమలపాకు సాగుకు ఖర్చు చాలా ఎక్కువ అవడం కారణంగా ప్రభుత్వాన్ని రైతులు ఇలా రాయితీ రూపంలో సాగు ఖర్చును కొంతమేరకు ప్రభుత్వం ఇచ్చి ఆదుకోవాలని సమావేశం కోరింది. సహాయ వ్యవసాయ సంచాలకులు వి. రామ కోటేశ్వరి మాట్లాడుతూ కౌలుదారులకు జేయాలజీ గ్రూపుల ద్వారా పంట రుణాలు ఇప్పించడానికి అవకాశం ఉందని రైతులందరూ సద్వినియోగపరచుకోవాలని తెలిపారు. అదే రుణాలను సకాలంలో చెల్లించి జీరో వడ్డీ పంట రుణాలకు అర్హులు కావాలని తెలిపారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి డైరెక్టర్ బొద్దులూరి రంగారావు మాట్లాడుతూ రైతులందరూ తమ పంటలను పంట నమోదు చేయించుకుని ఈ కేవైసీ ద్వారా వారి యొక్క నమోదు వివరాలను కచ్చితంగా చూసుకోవాలని తెలిపారు. మండల వ్యవసాయ సలహా మండలి చైర్ పర్సన్ లంకపోతు పిచ్చి రెడ్డి మాట్లాడుతూ చిరు పొట్ట దశలో వరికి యూరియాతోపాటుగా పొటాషి వాడినట్లయితే దిగుబడులు గణనీయంగా పెరుగుతాయని తెలిపారు. స్థానిక మండల వ్యవసాయ అధికారి దేగల వెంకట్రామయ్య మాట్లాడుతూ వరిలో ఇప్పుడిప్పుడే కనిపిస్తున్న ఆకు నల్లి ప్రమాదాన్ని జాగ్రత్తలను తెలియజేశారు. అనంతరం ములుకుదురు గ్రామం రైతులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ములుగుదురు పరిసర గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ అమరావతి రైతుల నిరసన




తాడికొండ మేజర్ న్యూస్ : నియోజకవర్గ కేంద్రమైన తాడికొండ గ్రామంలో చింతచెట్టు సెంటర్ వద్ద నందమూరి తారక రామారావు విగ్రహం సాక్షిగా నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూమోకాళ్లపై నిలబడి నిరసన ప్రదర్శన వినూత్నంగా చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ రెడ్డి కోర్టు కేసుల్లో తిరుగుతూ కోర్టులు అనుభవం సాధించి ప్రతిపక్ష నాయకుడు నిజాయితీపరుడైన చంద్రబాబును కూడా అక్రమ కేసుల్లో ఇరికించవచ్చు అని అనుకుంటున్నాడు కానీ న్యాయస్థానాల్లో చంద్రబాబు నాయుడుకి అనుకూలంగా తీర్పు వస్తుందని న్యాయం గెలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ధనేకుల హరిబాబు, బండ్లమూడి లింగయ్య, నూతక్కి సుబ్బారావు, ఆరుమల్ల పోల రెడ్డి, వెంకట్రావు, తోకల గోపి, పర్వీజ్, మద్దుల సాయి, కాశం శెట్టి పున్నారావు, రఫీ, అనీషా, ఎర్ర నరసిం హారావు, దొప్పల పూడి నాగేశ్వరావు, ఈదర రవి, కందుల రామారావు, ఎంపరాల రమేష్, త్రిపురనేని అప్పా రావు, పెద్ది తిరుపతిరావు, నీరుకొండ పెద్దబ్బాయి, జొన్నలగడ్డ చిన్న, మువ్వా రవి, ఆలపాటి నాగరాజు అధిక సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యర్రబాలెం లో కొవ్వత్తులతో నిరసన...ఆలయాల్లో ప్రత్యేక పూజలు





మంగళగిరి మేజర్ న్యూస్: టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ మంగళగిరి మండలం యర్రబాలెం గ్రామంలో రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య ఆధ్వర్యంలో టీడీపీ నేతలు, కార్యకర్తలు కొవ్వొత్తులతో శనివారం రాత్రి నిరసన తెలిపారు. చంద్రబాబు ఆరోగ్యం కుదుటపడాలని గ్రామంలో ఉన్న శివాలయం, గంగానమ్మ, రాముల వారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, అంబేడ్కర్ రాజ్యాంగం కాలరాస్తున్నారని గ్రామ స్తులు నినదించారు. నిరసన కార్యక్రమం గురించి సమాచారం తెలుసుకున్న పోలీసులు కార్యక్రమాన్ని అడ్డుకోవడానికి గ్రామ నాయకులకు ముందస్తుగా నోటీసులు అందజేశారు. గ్రామ పార్టీ అధ్యక్షులు నీలం అంకరావును అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య మాట్లాడుతూ అక్రమంగా అరెస్టు చేసిన చంద్ర బాబు నాయుడును బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభు త్వాన్ని సాగనంప డానికి ప్రజలు సిద్ధం గా ఉన్నారన్నారు. చంద్ర బాబుకు ఆరోగ్య సమస్యలు తీవ్రంగా ఉన్న ట్లు నివేదిక ఉంది, డీహైడ్రేషన్ తో చంద్రబా బు ఇబ్బంది పడుతున్నారని తేలింది. వైద్య నివేదిక బయట పెట్టకుండా అంతా బాగుం దని చెప్పుకు రావడం దారుణమని తెలిపారు. పెద్ద ఎత్తున మహిళలు, గ్రామపార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తు లు,ఈ నిరసన కార్యక్రమం మరియు ఆలయాల్లో పూజలు నిర్వహించిన వారిలో ఉన్నారు.

# మంగళగిరిలో బాబుతో నేను కార్యక్రమం



మంగళగిరి మేజర్ న్యూస్: మంగళగిరి పట్టణం 3,4,5,6,11,14 వార్డు పోలింగ్ బూత్‌లలో టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ రిమాండ్ ను నిరసిస్తూ బాబుతో నేను కార్యక్రమాన్ని టీడీపీ నాయకులు శనివారం నిర్వహించారు. చంద్రబాబును రాజకీయ కుట్రతోనే వైసీపీ ప్రభుత్వం జైలు లో పెటిందని వార్డులో ఇంటింటికి వెళ్లి ప్రజలకు కరపత్రాల ద్వారా వివరించారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోను, కరప్రతాలను పంచిపెట్టి టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి ఇంటికి ఎంత లబ్ధి చేకూరుతుందో వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగు మహిళ కార్య నిర్వహణ కార్యదర్శి వింజమూరి ఆశాబాల మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు అరెస్టుతో రాష్ట్రమంతా అట్టుడికుతోందని, ఆయన వెంటే మేమంతా అని సామాన్య ప్రజలు సైతం ఆయనకు మద్దతు పలుకుతున్నారని పేర్కొన్నారు. జగన్‌రెడ్డి అధికారం చేపట్టినప్పటి నుంచి అభివృద్ధిని గాలి కొదిలేసి అరాచకరం, రౌడీయిజం, గుండాయిజం పాలనతో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేశారన్నారు. అంతటితో ఆగకుండా పేదల ఆస్తులు, స్థలాలను సైతం వదలకుండా అక్రమించుకోవడమే వైసిపి నాయకులు పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు జరిగినా వైసిపి గల్లంతే అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో గోవాడ దుర్గారావు, భోగి వినోద్, అన్నం నాగబాబు, కందుల నాగార్జున, వాకా మాధవరావు, వంగర పెద లక్ష్మయ్య, జొన్నాదుల బాలకృష్ణ, బాపనపల్లి వాసు, సారమేకల గంగాధర్ రావు, నల్ల గొర్ల శివరామకృష్ణ, జొన్నాదుల వెంకట రామాంజనేయులు, కొల్లి వేణు, వెనిగళ్ళ భద్రయ్య, వెనిగళ్ళ హనుమంతరావు, బుర్రి సతీష్, భోగి మున్న, కోటా తరుణ్, పంది సురేష్, బాపనపల్లి ప్రసాద్, మొహమ్మద్ షరీఫ్ పాల్గొన్నారు.